

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 6 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 22



# నీరా'జనం'



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్...

జై భోలో గణేశ్ మహా రాజ్ కి జై .... గణపతి బొప్పా మోరియా .... జై జై గణేశా... బై బై గణేశా అంటూ గౌరి తనయుడికి ఉమ్మడి జిల్లా వాసులు ఘనంగా వీడ్కోలు పలికారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించిన గణనాథులకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలు ... బ్యాండుల మోత ... యువత తీన్మార్ స్టెప్పుల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. చివరి రోజు ఆయా మండపాల వద్ద పోటా పోటీగా లడ్డూల వేలం పాటలు కొనసాగాయి. చిన్న వడ్డేపల్లి ప్రాంతం లో నిమజ్జన ప్రక్రియను ప్రారంభించిన మేయర్ చిన్న వడ్డేపల్లి ప్రాంతం లో నిమజ్జనజ ప్రక్రియను మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, కమిషనర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి ప్రారంభించారు. ప్రతి నిమజ్జన ప్రాంతం లో కార్పొరేషన్ ద్వారా నోడల్ అధికారులను ఏర్పాటు చేశారు. పూర్తి స్థాయిలో నిమజ్జన ప్రాంతంలో మత్స్యశాఖ ద్వారా మిగతా 2లో..

**గంగ ఒడికి చేరిన గౌరీ తనయుడు**

**అంగరంగ వైభవంగా గణనాథుడి శోభాయాత్రలు**

**దారి పొడవునా నినాదాలతో హోరెత్తించిన భక్తులు**

**మహిళల కోలాటం... బ్యాండుల మోత**

**పోటా పోటీల లడ్డూల వేలం**

**వెల్లువెత్తిన నిమజ్జనోత్సాహం**

**ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం**

---



## సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్

2 లో

## నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



## నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

2 లో

చిన్న వడ్డేపల్లి ప్రాంతం లో నిమజ్జన ప్రక్రియను ప్రారంభించిన మేయర్, జిల్లా కలెక్టర్

అన్ని విభాగాలు సమన్వయం తో పనిచేయాలన్న మేయర్



## సమాజ మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు



రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

5 లో

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ డీఈవో



## మాస్టర్ ప్లాన్ ప్రకారం గద్దెల విస్తరణకు ప్రణాళికలు

భక్తులకు సౌలభ్యం కోసం క్యూ లైన్ లో ఏర్పాటు

సమ్మక్క సారలమ్మ దేవాలయం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఎస్.పి. శబరిష్

6 లో

## భూపాలపల్లిలో కిడ్నాప్, మేడారం అడవుల్లో దారుణ హత్య

2 లో






# నీరాజనం

మొదటి పేజీ తరువాయి..

గత ఈత గాళ్ల ను అందుబాటు లో ఉంచారు. ఇరిగేషన్ అధికారులను కూడా అందుబా టులో ఉం చినట్లు అధికారులు తెలిపారు. అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో అత్యంత భక్తి శ్రద్ధలతో పండుగ వాతావర ణంలో నిమజ్జనం శనివారంమధ్యా హ్నం వరకు జరుగుతుందని మేయర్ తెలిపారు. సాంప్రదా యంగా చిన్న వడ్డేపల్లి చెరువులో ని నిమజ్జనాన్ని ప్రారంభించడం అనవాయితీగా వస్తుందని, నిమజ్జనం సందర్భంగా టెంకాయ సమర్పించి ప్రారంభించడం జరిగిందని మేయర్ తెలిపారు.

**కమాండ్ కంట్రోల్ నుండి శోభాయాత్రను పరిశీలించిన సిపి....**

గణేశ్ నిమజ్జనం, శోభాయాత్ర కు సంబంధించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు, నిమజ్జన ప్రాంతాలు, శోభాయాత్ర నిర్వహించే మార్గాలలో ప్రస్తుత స్థితి గతుల పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షించారు. నిమజ్జనం , శోభాయాత్ర కై ఏర్పాటు చేసిన 583 సిసి కెమెరాలకు సంబంధించిన దృశ్యాలను కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసులు తిలకిస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

## సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 05 ,మేజర్ న్యూస్: ఎన్ ఏ ఎస్ లో దేశ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల నుండి ఒక్క జనగామ జిల్లా నే టాప్ 50 లో చోటు సంపాదించుకునేలా దిశా నిర్దేశం చేసినందుకు గాను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాదులోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , అదనపు కలెక్టర్, డి. ఈ. ఓ పింకేష్ కుమార్ లు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం వెనుక ప్రతి ఉపాధ్యా యుల, విద్యార్థినీ విద్యార్థుల కృషి అలాగే వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉందని తెలిపారు. మున్ముందు విద్యారంగంలో జనగామ జిల్లా మ రిన్ని అంశాలలోఉన్నత స్థానాల్లోనిలబడేలా అందరూ సహకరించాలన్నారు.

## భూపాలపల్లిలో కిడ్నాప్, మేడారం అడవుల్లోదారుణ హత్య

తాడ్వాయి సెప్టెంబర్ 05మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 3న కిడ్నాప్కు గురైన వ్యక్తి ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో దారుణ హత్యకు గురి కాగా మృత దేహం శుక్రవారం లభ్యమైంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్కు చెందిన మహమ్మద్ బాసిత్ (20) సెప్టెంబర్ 3న తన మిత్రుడు అరుణ్తో కలిసి ద్విచక్ర వాహనం పై కోర్ట్ నుండి వస్తున్నక్రమంలో శాంతి నగర్ జంక్షన్ చర్చి వద్ద మధ్యాహ్నం 1.30 గంటలకు బబ్లు, ప్రశాంత్, కుషాల్ మరి కొంత మంది వ్యక్తులు ఇద్దరి పై దాడి చేసి ఎండి బాసిత్ను కారులో ఎక్కించుకుని కిడ్నాప్ చేశారాని మృతుడి తల్లి సభియ భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేశారు.కాగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం నుండి తాడ్వాయి వైపు వస్తుంటే సుమారు 2కి. మీ దూరంలో రోడ్డు నుండి కుడి వైపు 500 మీటర్ల దూరంలో గుట్ట దిగాక కట్టేసి చంపి కాల్చిన మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. భూపాలపల్లి సీఐ నరేష్, ఎస్ఐ సాంబమూర్తి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి, మృత దేహానికి పంచనామా నిర్వహించి భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు స్థానిక పోలీస్ అధికారులు తెలిపారు.

# నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

వరంగల్, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ సూర్య: నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద లు తెలిపారు. శుక్రవారం వరంగల్ పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద టెంకాయ సమర్పించి నిమజ్జనాన్ని మేయర్, కలెక్టర్ లు సంయుక్తం గా ప్రారంభించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగిందని ఇందుకోసం పది రోజుల ముందుగానే రూ. 1 కోటి 20 లక్షలు కార్పొరేషన్ ద్వారా కేటాయించి వివిధ శాఖల సమన్వయంతో పనిచేసేలా ప్రతి డిపార్ట్మెంటును సమన్వయం చేసుకుంటూ లైటింగ్ ఏర్పాట్లు, సివిల్ పనులు, క్రేన్ల ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి నిమజ్జన ప్రాంతం (పాయింట్)లో కార్పొరేషన్ ద్వారా నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పూర్తిస్థాయిలో నిమజ్జనం అయ్యే విధంగా వారు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటారని నిమజ్జన ప్రాంతంలో మత్స్యశాఖ ద్వారా గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారులను కూడా అందుబాటులో ఉంచామని కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ లో ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని, పోలీస్ ఇరిగేషన్ మైన్స్ ఫిషరీష్ కార్పొరేషన్ తో సహా అన్ని విభాగాల అధికారుల సమన్వయం తో అత్యంత భక్తి శ్రద్ధలతో పండగ వాతావరణం లో నిమజ్జనం శనివారం మధ్యాహ్నం వరకు జరుగుతుందని తెలిపారు. సాంప్రదాయం గా చిన్న వడ్డేపల్లి చెరువులోని నిమజ్జనాన్ని ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందని, నిమజ్జనం సందర్భంగా టెంకాయ సమర్పించి ప్రారంభించడం జరిగిందని మేయర్ తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ నగరంలోని ప్రధాన 17 చెరువులలో 6500 విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చిన్న వడ్డేపల్లి చెరువులోనే 4000 విగ్రహాలు వచ్చే అవకాశాలు ఉన్నందున ఏడు క్రేన్లు ఏర్పాటు చేసి షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. ఉర్సు గుట్ట చెరువులో వెయ్యి విగ్రహాల వరకు, గురజాల చెరువు నర్సంపేటలో, పర్వతగిరి చెరువుల్లో నిమజ్జనంకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 71 గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్ నియంత్ర జరిగేలా శాఖ



సహకారంతో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఫిషరీస్, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ , బల్దియా అధికారుల తో పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని శనివారం ఉదయం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశం ఉందని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో ఏడు క్రేన్లను నిమజ్జనానికి అందుబాటులో ఉంచామని వరంగల్ పరిధికి సంబంధించి సుమారు వెయ్యి విగ్రహాలు నిమజ్జనానికి ఇక్కడికే వస్తాయని అధికారులు సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులను కేటాయించడం జరిగిందని రాత్రి వేళలో కూడా నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. అధికారులు కూడా అందుబాటులో ఉంటారని రాత్రి మొత్తం కూడా నిమజ్జనం కొనసాగుతుందని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమం లో కార్పొరేటర్లు సురేష్ జోషి, కావేటి కవిత బస్వరాజు కుమారస్వామి, డి సి పి.షేక్ సలీమా,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏ సి పి శుభం, ఇరిగేషన్ బల్దియా ఈ ఈ లు కిరణ్ ,భీమ్ రావు ,ఎం హెచ్ ఓ డా.రాజేష్ ,ట్రాఫిక్ ఏ సి పి సత్యనారాయణ , తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.




# నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 05 ,మేజర్ న్యూస్ సూర్య : ఎదైన నేరం చేస్తే కోర్టులో శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ ఏడాది జనవరి నెల నుండి ఆగస్టు మాసం వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ న్యాయ స్థానాల్లో జరిగిన ట్రయల్స్ కేసుల్లో నిందితులకు శిక్షలు పడటంలో కృషి చేసిన పోలీస్అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల అభినందన సభను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని నిందితులకు కోర్టులో శిక్షలు పడటంలో కృషి చేసిన జాయింట్ డిప్యూటీ డైరక్టర్, డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, దర్యాప్తు అధికారులు, కోర్టు, ప్రాసెస్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గతంలో ఏన్నడూ లేని విధంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడిన శాతం పెరిగిందని తెలిపారు. ఇది ఏ ఒక్కరి వలన జరిగిందని కాదని. ఏవరికి వారు వారికి అప్పగించిన





విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించడం ద్వారా ఇలాంటి మెరుగైన ఫలితాలను రావడం జరిగిందని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది జరిగిన ట్రయల్ కేసుల్లో మొత్తం 16 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయని , ఇందులో 6 హత్య కేసుల్లో ఐదు కేసుల్లో యావజ్జీవ కారాగార శిక్ష పడగా,ఒక కేసులో పది సంవత్సరాల జైలు శిక్షను కోర్టు విధించగా,నాలుగు ఆత్యాచార కేసుల్లో రెండు కేసుల్లో జీవితఖైదు, మరో రెండు కేసుల్లో ఇరువై సంవత్సరాల జైలు విధించగా, ఎస్టీ,ఎస్సీ మానభంగం కేసులో ఏడు సంవత్సరాలు, చోరీ మరియు ఇతర కేసులకు సంబంధించి ఐదు కేసుల్లో మూడు సంవత్సరాల చోప్పున జైలు విధించడం జరిగిందని తెలిపారు. నిందితులకు శిక్షలు పడటం ద్వారా బాధితులను న్యాయం జరగడంతో పాటు కోర్టు, పోలీసులపై ప్రజలకు నమ్మకం గౌరవం పెరుగుతుందని అన్నారు. పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంలో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం ఇన్స్పెక్టర్ స్థాయి పోలీస్ అధికారిని కోర్టు మానిటరింగ్ అధికారిగా నియమించడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.కార్యక్రమములో అదనపు డిసిపి రవి, వరంగల్ ప్రాసిక్యూషన్ ఆఫ్ జాయింట్ డిప్యూటీ డైరక్టర్ రాములు, సంగారెడ్డి జిల్లా ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరక్టర్ సత్యానారయణ ,సిసిఆర్బి ఏసిపి డేవిడ్ రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సంతోషి, శ్రీనివాస్, వాసుదేవ రెడ్డి, పావని, రాజమల్లా రెడ్డి, దుర్గాబాయి, భరోసాకేంద్రం న్యాయధికారి నీరజ, ఇన్స్పెక్టర్లు శ్రీధర్, ముస్కా శ్రీనివాస్, రవికుమార్, కరుణాకర్, పుల్యాల కిషన్, ఎస్.ఐ నర్సింహరావుతో పాటు సిసిఆర్బి సిబ్బంది, కోర్టు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డ్సు పాల్గొన్నారు.

# పందిరి సాగుతో అధిక దిగుబడులు

### రాఘవరెడ్డి పేటలో బోడ కాకర పంట పరిశీలన

### జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్

టేకుమట్ల సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య : పందిరి సాగుతో రైతులు తీగజాతి మొక్కల నుండి అధిక దిగుబడిని పొందవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన కూరగాయల పందిరిలో బోడ కాకర చేపట్టారని ఈ పందిరి సాగును జిల్లా ఉద్యానవన అధికారి ఎడ్ల అనిల్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పందిరి విధానంలో సాగు చేయడం వలన పంటకు ఎండ,వర్షం, గాలి వంటి వాతావరణం మార్పుల ప్రభావం తక్కువగా ఉంటుందని, కీటకాలు, వ్యాధులు, తక్కువ గా రావడం వలన పురుగు మందుల ఖర్చు తగ్గుతుందని, సాధారణ సాగుతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధిక దిగుబడి వస్తుందని, ఈ పందిరి సాగు ద్వారా పండించిన బోడ కాకర నాణ్యతతో ఉండి మార్కెట్లో మంచి ధర లభిస్తుందని ఆయన తెలిపారు. అంతేకాక పందిరి సాగు విధానానికి ప్రభుత్వ ప్రోత్సాహకం లభిస్తుందని, ఉద్యాన శాఖ నుండి సబ్సిడీ, సాంకేతిక సహాయం అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు. ముఖ్యంగా సన్న చిన్న



కారు రైతులు పందిరి సాగు కూరగాయల నిర్మాణం చేపడితే ఒక యూనిట్( 20 గుంటలు ) కు రూపాయలు 50 వేల వరకు రాయితీ ప్రభుత్వం నుంచి అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక రైతు గరిష్టంగా ఐదు యూనిట్ల వరకు ఈ రాయితీ పొందవచ్చని, మరిన్ని వివరాలకు జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ కోరారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వర్ధన్నపేట

### మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు నిత్యావసర వస్తువుల పై జీఎస్టీ సుంఖాలను భారత ప్రధాని నరేంద్ర మోడీ తొలగించారని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. జివిస్టి సుఖాన్ని ఎక్కువ శాతంలో తగ్గించినందుకు గాను శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో వర్ధన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమా నికి కొండేటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై విశిష్ట అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమైన నిత్యవసర సరుకులకు పూర్తిగా జీఎస్టి సుంకన్ని తొలగించడం వల్ల అట్టడుగున ఉన్న పేద నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని భారతీయ జనతా పార్టీ అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పనిచేస్తుందో అది అక్షరాల ఈ జీఎస్టీ సుఖాన్ని తగ్గించడం వల్ల నిజమవుతుందని వారన్నారు. భారతదేశ చరిత్రలో కనీ,విని ఎరగని స్థాయిలో నిత్యవసర సరుకులకు పై జీఎస్టీ సుంకాన్ని 18% నుండి 5 శాతం వరకు,



మరికొన్నిటికి పూర్తి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్ర మోడీ నాయకత్వానికి దేశ ప్రజలు మూకుమ్మడిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, మాజీ మండల అధ్యక్షులు రాయపూరపు కుమారస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, మాజీ టౌన్ అధ్యక్షులు పెద్దూరి రాజకుమార్, సీనియర్ నాయకులు బోయినపల్లి దేవేందర్ రావు, ఐత రవి,తేజ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి సింగం శ్రీనివాస్, మండల కార్యదర్శి శ్రీ రాముల సంపత్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు భూక్య శ్రీనివాస్ డోలి సతీష్, మల్లెపాక అనిల్, దేవేందర్ పాల్గొన్నారు.

# విక్టరీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ



రాయపర్తి సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కాట్రపల్లి గ్రామం లోని విక్టరీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు తొమ్మిది రోజులుగా ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో వినాయకుడికి భక్తులు ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి వినాయకుడికి ఇష్టమైన ఉండ్రాళ్లను నైవేద్యంగా పెట్టి వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకొని చివరి రోజు శుక్రవారం వినాయకుని నిమజ్జనం చేస్తున్న సందర్భంగా గ్రామంలోని భక్తులందరికీ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా భక్తులకు వినాయకుని వద్ద ప్రత్యేకంగా పూజలు చేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షులు చిడిమిళ్ళ అశోక్ ఉపాధ్యక్షులు గాదె రాజు మహిళా అధ్యక్షురాలు కుక్కడపు జయశ్రీ యూత్ సభ్యులు గిరుక యాకయ్య గిరుక సురేష్ పెంతల రాజు మొర్రి రాజేందర్ గుండ్లపల్లి భాస్కర్ గుండ్లపల్లి అశోక్ పిండి పోలు బిక్షపతి రాంపల్లి మధు ముద్రబోయిన శ్రీనివాస్ గుండ్లపల్లి మధు కొనుకటి అశోక్ గుండ్లపల్లి సుమన్ గాదె వెంకన్న గాదె అశోక్ చిడిమిళ్ళ సతీష్ గుండ్లపల్లి అశోక్ కిష్టయ్య గాదె సోమయ్య మల్యాల విష్ణు గుండ్లపల్లి రవి నూనె ముంతల మంగమ్మ మండల సురేష్ తదితరులు పాల్గొన్నారు.






# గొర్రెల దొంగ అరెస్ట్

### 10 గొర్రెలు ,రూ.60 వేలు స్వాధీనం

గీసుగొండ సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): గొర్రెలను అపహరిస్తున్న వ్యక్తిని గీసుగొండ పోలీసులు పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గీసుగొండ,దామెర, దుగ్గొండి,ఆత్మకూరు ప్రాంతాల్లో గత నెల రోజులుగా గొర్రె పొట్టేళ్లను అపహరించిన బండ వరుణ్,అన్నబోయిన గణేష్ అనే వ్యక్తులు తప్పించుకు తిరుగుతున్నారని పోలీసులు తెలిపారు.కాగా శుక్రవారం ఊకల్ క్రాస్ ఎస్.ఐ కుమార్ ఆధ్వర్యంలో వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా స్విఫ్ట్ డిజైర్ కారులో గొర్రెలను తరలిస్తున్న బండి వరుణ్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రూ.60వేల నగదు10 గొర్రెలు,మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ ఏ.మహేందర్ తెలిపారు.

### వినాయక నిమజ్జనం ప్రారంభించిన కార్పొరేటర్

### కట్టమల్లన్న చెరువు వద్ద నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

### కార్పొరేటర్ - సుంకరి మనీషా శివకుమార్



గీసుగొండ సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కట్టమల్లన్న చెరువు దగ్గర మున్సిపల్ అధికారులతో కలిసి నిమర్జన ఏర్పాట్లను స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఎనిమిది ప్రాంతాలలో వినాయక నిమజ్జనం జరుగుతుందన్నారు.అందులో కట్టమల్లన చెరువు ఒకటని, వినాయక నిమజ్జనంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా మున్సిపల్ శాఖ ద్వారా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.గతంలో మాదిరి రెండు క్రేన్ లు అందుబాటులో ఉంచామని,మున్సిపల్ సివిల్,ఇరిగేషన్,ఎలక్ట్రికల్, మెడికల్, శానిటేషన్ అధికారులు,సిబ్బంది అందుబాటులో ఉండి వినాయక నిమజ్జనం సజావుగా సాగేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కట్టమల్లన్న బండ్ ఇంచార్జి మేనక, మున్సిపల్ ఏఈ కె.కృష్ణమూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్,అర్జున్, శ్రావణ్,ఎలక్ట్రికల్ ఏఈ నరేష్,శానిటరీ ఎస్ఐ చరణ్,శానిటరీ జవాన్ రాజబోయిన రమేష్, పుల్లా రమేష్ మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# భావితరాల నిర్మాతలు ఉపాధ్యాయులు





## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 5 (మేజర్ న్యూస్): భావితరాల నిర్మాతలు ఉపాధ్యాయులేనని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం క్రీస్తు శేషులు, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థరెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంపత్ రావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలని, వారి చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు, సమాజ





భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలి అని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో అధిక సంఖ్యలో గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ సేవలందిస్తున్న ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయము. విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. అనంతరం ములుగు జిల్లాలో 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అతిథుల చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి ఈ.సూర్యనారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, గుళ్లపెల్లి సాంబయ్య, మండల విద్యాధికారులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, జిల్లా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గణనాథుడికి ఈగ మల్లేశం ప్రత్యేక పూజలు

వర్ధన్నపేట సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండల కేంద్రం పిరంగడ్డ కు చెందిన ముదిరాజ్ యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేద పండితులు శేషం వెంకట రమణ చారి అధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి పూజ కార్యక్రమంలో కేంద్ర ఖాదీ , చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి సుఖ సంతోషాలతో ఉండాలని వారు స్వామి వారిని వేడుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో సిలివేరు కుమారస్వామి, జన్నపురెడ్డి దేవేందర్ రెడ్డి, కరిమిల్ల సంపత్ రావు, గణపతి ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు నక్క రాజు, కుక్కల రాకేష్, బోనాల హరీష్, మట్టపల్లి అనిల్, భూమా రంజిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు



## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శారద

నర్సంపేట, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ సూర్య: నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం సాయంత్రం నర్సంపేట మండల కేంద్రంలోని దామెర చెరువు నిమజ్జన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించి గణేష్ విగ్రహాల నిమజ్జనం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 17 ప్రధాన చెరువుల వద్ద 6500 విగ్రహాలు ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. 71 గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, ఆయా నిమజ్జన ప్రాంతాల వద్ద జిల్లా స్థాయి అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవో లను ప్రత్యేక అధికారులుగా నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాఫీగా గణేష్ శోభాయాత్ర జరిగేలా నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.నర్సంపేట లోని దామెర చెరువులో సుమారు 1000 విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉందని, దానికి తగ్గట్టు క్రేన్లు తదితర ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రెవెన్యూ మున్సిపల్ ఇరిగేషన్ శాఖల సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



నిమజ్జన ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో తాహసిల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు

### రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

### ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ డీఈవో

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ సూర్య: సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో పూర్వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకుని గురు పూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఈవో వాసంతి, తదితరులు పూలమాలలు వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులే తనను ప్రభావితం చేశారని తెలిపారు. పాఠశాల నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు తన ఉపాధ్యాయులు, అధ్యాపకుల బోధనలతో తీర్చిదిద్దడం వల్లనే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. జిల్లాలో 1,45,294 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండ





డం చాలా గొప్ప విషయం అభినందనీయమని అన్నారు. కొన్ని జిల్లాల్లో చదువుకునే వారి సంఖ్య తక్కువ శాతం ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడానికి గల కారణాలను గతంలో పరిశీలించిన అనంతరం జిల్లాలో దాదాపు 22 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ డిజిటల్ విద్యా బోధన విధానం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో వివిధ కారణాల వల్ల ఉపాధ్యాయుల సంఖ్య ఉన్నప్పటికీ విద్యార్థులు లేరని అన్నారు. శాసనమండలి సమావేశాలలో ఒకరోజు విద్య పైనే సమావేశం పెట్టామని, ఆ సమావేశంలో ముఖ్యమంత్రి సహా పాల్గొన్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. విద్యారంగంలో మనం చేయాల్సిన కృషి ఇంకా ఎంతో ఉందన్నారు. సమాజం పట్ల ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజ లక్ష్యాలను చేరుకునే విధంగా విద్యార్థులను ఉపాధ్యా యులు తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలన్నారు. అభ్యసన పద్ధతులను ఉపాధ్యాయులు మెరు గుపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠ్యాంశాలను విద్యా ర్థులకు అర్థమైనరీతిలో ఉపాధ్యాయులు బోధించాలన్నారు. స్ఫూర్తిగా నిలిచే ఉపాధ్యాయుల కథనాలను చదివి అదే నమూనాలో విద్యార్థులకు ఉపాధ్యా యులు బోధనను అందించాలని కోరుకుంటామని అన్నారు. ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మా ట్లాడుతూ జీవితంలో అనుకున్న లక్ష్యం సాధించడానికి, ఎదగడానికి విద్యనే సహాయపడుతుందని అన్నారు. ఒక దేశం అభివృద్ధి చెందటం




తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏదైతే బోధిస్తారో అది గుర్తుండి పోతుందన్నారు. ప్రతి టీచర్ ఏదో ఒక విషయంలో గొప్పగా ఉంటారని అందుకే ప్రతి టీచర్ ఉత్తములేనని పేర్కొన్నారు. సమాజం బాగుపడాలంటే అది ఉపాధ్యాయుల కృషితోనే సాధ్యమని అన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి మాట్లాడుతూ పాఠశాల విద్యలో హనుమకొండ జిల్లా ముందుందని అన్నారు. జిల్లాలో 873 పాఠశాలలు ఉన్నాయని, ఒక లక్షకు పైగా విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు. విలువలతో కూడిన భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యారంగంలో దేశంలోనే జిల్లాకు మంచి స్థానంలో నిలబెట్టే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో 45 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించామని, 500 వరకు ప్రవేశాలు జరిగాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రవేశాలు పెరగనున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల పురోగతికి జిల్లా కలెక్టర్ అందిస్తున్నారని అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అనుకున్న వాటికంటే ఎక్కువ అడ్మిషన్స్ రావడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతి వివరాల నివేదికను వివరించారు. సమావేశం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 55 మంది ఉపాధ్యాయులను డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , డీఈఓ వాసంతి శాలువాలు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని తెలియజేస్తూ పలువురు ఉపాధ్యాయులు స్ఫూర్తి గీతాలను ఆలపించారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ విద్యార్థినులు చేసిన స్వాగతం నృత్యం ఆకట్టుకుంది. సమావేశంలో మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, పాఠశాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవాభావానికి మారుపేరుగా నిలిచిన

# మదర్ థెరిస్సా నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ రూరల్, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: ప్రపంచానికి ప్రేమ, దయ, మరియు నిస్వార్థ సేవ అంటే ఏమిటో తన జీవితంతో చూపించిన మదర్ థెరిస్సా నేటి తరం స్ఫూర్దిదాయకంగా తీసుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి





అన్నారు. శుక్రవారం మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా ఆయన ఫాతిమా నగర్ కూడలో వద్ద ఉన్న మాథర్ థెరిసా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మదర్ థెరిస్సా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, పేదలకు, అనాథలకు మాతృస్నేహాన్ని అందించిన మహత్తర వ్యక్తిత్వం. ఆమె సేవా దృక్పథం ఈ రోజున ప్రతి ఒక్కరికీ మార్గదర్శిగా నిలవాలి అన్నారు. యువతలో సేవా భావం పెంపొందించేందుకు ఆమె జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమాకాంత్ సాగరిక, డివిజన్ అధ్యక్షులు రమేష్, వరంగల్ డయాసిస్ పాలనాధికారి ఫాదర్ విజయపాల్, ఫాతిమా కతిడ్రల్ చర్చ్ విచారణ గురువు ఫాదర్ కాసు మరెడ్డి, విచారణ కమిటీ అధ్యక్షులు బొక్కా దయాసాగర్, విగ్రహ కమిటీ కన్వీనర్ రాజ్ మోహన్ రావు, కూరపాటి వెంకట నారాయణ, సిద్ధిఖీ, తిరునహరి శేషు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కాలనీలో రోడ్డు నిర్మాణాలు పూర్తి చేస్తా

### శంకుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు మధ్య కాల పరిమితి ఉండదు

### అందరి సహకారంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేస్తాం

హనుమకొండ రూరల్, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ సూర్య: శంకుస్థాపన చేసిన నిర్ణీత కాలవ్యవధిలోనే ప్రారంభోత్సవం కూడా చేసుకుంటూ అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు . శుక్రవారం కాజీపేట లోని అంబేద్కర్ కాలనీలో సుమారు 90 లక్షలతో 61,62, 63వ డివిజన్లకు సంబంధించిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే నాయిని ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి చేపట్టిన 21 నెలల కాలంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వర్షాకాలంలో చాలా ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం నుంచి కాపాడుకోగలిగామని అన్నారు. నియోజవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులకు సహకారం అందిస్తున్న ప్రజలకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ప్రధాన కాలనీలను అత్యవసర రోడ్లను నిర్మాణం చేపట్టుకొని గత పాలకుల ప్రభుత్వాల చేతుల్లో అభివృద్ధికి నోచుకుని చాలా కాలనీలను కూడా అభివృద్ధి చేసుకున్నమని తెలిపారు. అంతకు ముందు అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.




## ఉయ్యాల పాటల పురాతన కళాకారిణి కి విక్టరీ యూత్ క్లబ్ చేయూత

రాయపర్తి సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల పాటల పురాతన కళాకారిణి గుండె బుచ్చి వెంకటమ్మ శుక్రవారం గ్రామంలోని విక్టరీ యూత్ ఆధ్వర్యంలో చేయూతనిచ్చారు బుచ్చి వెంకటమ్మ గత 50 సంవత్సరాలుగా గ్రామంలోని ప్రధానా కూడళ్లలో ఉయ్యాల పాటలు వర్ణ దేవుని పాటలు పాడుతూ మహిళలతో కోలాటాలు వేయిస్తున్నారు ఇప్పటికీ ఉయ్యాల పాటలతో పాటు వర్ణ దేవునిపై పాటలు పాడుతుంది వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన బుచ్చి వెంకటమ్మను గ్రామానికి చెందిన విక్టరీ యూత్ క్లబ్ఆధ్వర్యంలో అధ్యక్షులు చిడి మిళ్ళ అశోక్ ఉపాధ్యక్షులు గాదె రాజు మహిళా అధ్యక్షురాలు జయశ్రీ ఆధ్వర్యంలో వెంకటమ్మను శాలువాతో సన్మానించి వెయ్యి రూపాయల నగదు తో పాటు 25 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో విక్టరీ యూత్ సభ్యులు గిరుక సురేష్ మొర్రి రాజేందర్ గుండ్లపల్లి భాస్కర్ పెంతల రాజు పిండి పోలూ బిక్షపతి గుండ్లపల్లి అశోక్ గుండ్లపల్లి మధు మండల సురేష్ నూనె ముంతల మంగమ్మ తదితరులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆశయాలతో సమాజ సేవకై క్లియర్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ

### సానికొమ్ము వినీత్ రెడ్డి



ములుగు, సూర్యా ప్రతినిధి సెప్టెంబర్ 5 (మేజర్ న్యూస్): మంచి ఆశయంతో సమాజ సేవ కోసం ఎన్జీవో ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత సేవ చేయాలని క్లియర్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించినట్టు సంస్థ అధ్యక్షులు సానికొమ్ము వినీత్ రెడ్డి తెలిపారు. ములుగు స్థానిక రామాలయంలో గణపతి నవరాత్రుల చివరి రోజు శుక్రవారంనాడు రామాలయ కమిటీ సహకారంతో, క్లియర్ హ్యాండ్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఈ సేవా సంస్థ సుదీర్ఘ ప్రయాణం ప్రారంభమవుతుందని, మొదటి కార్యక్రమంగా చేపట్టిన ఈ మహా అన్నప్రసాద వితరణకు విశేష స్పందన లభించడం ఆనందకరమని సంస్థ అధ్యక్షుడు సానికొమ్ము వినీత్ రెడ్డి తెలిపారు. భవిష్యత్లో కూడా ఇదే విధంగా ప్రజలు సహకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామాలయ కమిటీ తరపున వాసుదేవ రెడ్డి, రాకేష్ రెడ్డి, ప్రశాంత్, సత్యం తదితరులు పాల్గొనగా, క్లియర్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవకులలో శ్రీకాంత్, వినోద్ కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# మాస్టర్ ప్లాన్ ప్రకారం గద్దెల విస్తరణకు ప్రణాళికలు



## భక్తులకు సౌలభ్యం కోసం క్యూ లైన్ లో ఏర్పాటు

### సమ్మక్క సారలమ్మ దేవాలయం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఎస్.పి. శబరిష్

తాడ్వాయి సెప్టెంబర్ 05మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్.,కొత్త మాస్టర్ ప్లాన్ అమలు లో భాగంగా గద్దెల ప్రకారం విస్తరణ ప్రణాళికలకు దేవాదాయ శాఖ అధికారులతో పాటు,పోలీస్ అధికారులు భద్రతా ఏర్పాట్లకు అనుగుణంగా స్థలాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా





కలెక్టర్,ఎస్పి,సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంతం చుట్టూ కలియ తిరుగుతూ కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం సమ్మక్క,సారలమ్మ,గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలు వరుస ప్రకారం విస్తరణ ప్రణాళికలు, సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం కొరకు భక్తులు సౌలభ్యం గా క్యూలైన్ ల ఏర్పాటు,వి ఐ పి, వి వి ఐ పి ల, ఎంట్రీ తదితర అంశాలను క్షుణ్ణంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీరస్వామి,ములుగు డి.ఎస్.పి రవీందర్,దేవదాయ శాఖ డి ఈ సి హెచ్ రమేష్ బాబు, పూజార్ల సంఘం అధ్యక్షులు జగ్గారావు,డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు,సిఐ దయాకర్,ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలకు 55 వేల విరాళం అందించిన బిల్లా సుధీర్ రెడ్డి

రాయపర్తి సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అన్ని వార్డులలోని వినాయక మండపాలలో కొలువై ఉన్న వినాయకునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి నిర్వాహకులకు 55 వేల రూపాయలను విరాళంగా అందించిన టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆ వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు ఎంతో భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు నిర్వహించి భజనలు చేసి భక్తితో కొలిచిన వినాయకుడిని అంతే భక్తితో నిర్వాహకులు వినాయక నిమజ్జనం చేసుకోవాలన్నారు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులు ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎం డి నయీమ్ పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల సీనియర్ నాయకులు మచ్చ నీలయ్య మండల యువజన అధ్యక్షులు కళ్యాణ్



గౌడ్ నాయకులు ఉబ్బని అశోక్ కాసరబోయిన శ్రీనివాస్ రియాజ్ నల్ల మహేందర్ మచ్చ సంతోష్ ప్రవీణ్ ఉబ్బని నవీన్ రాజశేఖర్ సాయికుమార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ పై సిబిఐ కేసు

### భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర

### రైతుల సమస్యలపై బిఆర్ఎస్ లీడర్ల ధర్నా

మొగుళ్లపల్లి , సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మాజీ సీఎం కేసీఆర్ లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డాడు అంటూ ప్రభుత్వ పాలకులు చేస్తున్న ప్రచారం దుర్మార్గమైందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఖండించారు. రైతులకు సరిపడా యూరియా తెప్పించి ఇవ్వాలని,రాజకీయ దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ ను సిబిఐ కి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో లీడర్లతో కలిసి మాజీ ఎమ్మెల్యే నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేకనే కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కెసిఆర్ పై అక్రమంగా సిబిఐ కేసును పెట్టారని దానిని వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.గత ఎన్నికల్లో





తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.రాష్ట్రంలో రైతులు పండించే పంటలకు యూరియా సరిపడా దొరకపోవడంతో సొసైటీ గ్లోమర్ సెంటర్ల వద్ద నిద్ర లేకుండా అన్నం తినకుండా పడిగాల్పులు కాస్తూ ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వానికి చలనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు.ఇప్పటికైనా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్ బల్గూరి తిరుపతిరావు,చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ కొడారి రమేష్,మాజీ జెడ్పిటిసి సదయ్య,వరంగల్ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్రావు,పార్టీ జిల్లా నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి,మాజీ సర్పంచులు దానబోయిన రాములు,నరహరి వెంకట్ రెడ్డి, గూడెపు శ్రీనివాస్, నైనకంటి ప్రభాకర్ రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,చిట్యాల ఏఎంసీ మాజీ డైరెక్టర్ ముడుపు రవీందర్ లీడర్లు పాల్గొన్నారు.




## శాంతియుతంగా గణేష్ నిమజ్జన నిర్వహించాలి

### అత్యావసరమైతే100కు డయల్ చేయండి

### జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5,మేజర్ న్యూస్ (సూర్య): శాంతియుతంగా గణేష్ నిమజ్జనం నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సూచించారు.గణేష్ నిమజ్జనోత్సవ సందర్భంగా మహబూబాబాద్ నిజం చెరువు, మరిపెడ మాకుల చెరువు,తొర్రూరు చెరువు తదితర నిమజ్జన ఘాట్ ల ను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేందుకు పోలీస్ శాఖ విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేసింది.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గణేష్ విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరంగా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు నిమజ్జనం కోసం వచ్చే సందర్భంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అదేవిధంగా అత్యవసర



పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు అంబులెన్స్, రక్షణ బృందాలు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు ప్రజలందరూ పోలీసులకు సహకారాన్ని అందించాలని , ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ నంబర్కు కాల్ చేయగలరు లేదా సమీప పోలీసులను సంప్రదించలన్నారు.ఈ పవిత్ర వేడుకను సురక్షితంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ డీఎస్పీ క్రిష్ణ కిషోర్ , మహబూబాబాద్ సీఐ మహేందర్ రెడ్డి, మరిపెడ సీఐ రాజ్ కుమార్ ఎస్ఐ సతీష్ , తొర్రూరు , సీఐ గణేష్ ,ఎస్ఐ ఉపేందర్,బందోబస్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన మేయర్

### చరవాణి ద్వారా నిర్వహణ తీరు ను అడిగి తెలుసుకున్న మేయర్

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ సూర్య: గణేష్ నిమజ్జన ప్రాంతాలతో పాటు శోభాయాత్రకు సంబంధించి దృశ్యాలను నిమజ్జన తీరును బల్దియా ప్రధాన కార్యాలయం లోగల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ సి సి సి) నుండి శుక్రవారం నగర మేయర్ గుండు సుధారాణి పర్యవేక్షించారు. ఈ సందర్భం గా మేయర్ సి సి కెమెరా పుటేజీ





లను పరిశీలించి నిమజ్జన ప్రదేశాల వద్ద ప్రత్యేకం గా నియమించిన నోడల్ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి వాస్తవ పరిస్థితులను ఆడికి తెలుసుకొని అక్కడ కొనసాగుతున్న నిమజ్జన తీరు ఏర్పాట్లను నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. సమర్థవంతం గా చేపట్టుటకు మేయర్ తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఈ ఈ మాధవి లత ,డి ఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు తరలిన జిపిఓలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాకు సంబంధించి గ్రామ పంచాయతీ పాలన అధికారులు( జిపిఓలు) నియామక పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకునేందుకు శుక్రవారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు.హైదరాబాద్ లో నియామక పత్రాలను స్వీకరించేందుకు హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం నుండి జిపిఓల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి 110 మంది జిపిఓ లు మూడు బస్సుల్లో హైదరాబాద్ కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారి గౌరీ శంకర్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులు

### గ్రేటర్ వరంగల్ నగర మేయర్ - గుండు సుధారాణి

**ఆకుతోట ఫంక్షన్ హాల్ లో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవాలు**

**ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మేయర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, తదితరులు**

వరంగల్ సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య)తరగతి గదుల్లో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులు గురువులని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా వరంగల్ లోని ఆకుతోట ఫంక్షన్ హాల్లో శుక్రవారం మేయర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి లతో కలసి జ్యోతి ప్రజలను చేసి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ విద్యతోపాటు విలువైన జ్ఞానాన్ని నేర్పించేది గురువులని అన్నారు. బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురువుల స్థానం ఎంతో తెలియజేస్తుంది అన్నారు.ఒక విద్యార్థి జీవితాన్ని మారుస్తుంది చదువు కాదు చదువు నేర్పించే గురువు అని అన్నారు. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే గురువుల మనకు జీవితం బోధిస్తారు అన్నారు. గురువు లేకుండా సమాజానికి మార్గం ఉండదని వారి జీవితాలే విద్యార్థులకు బోధనలుగా నిలుస్తాయని, గురువుల సేవలు ఎన్నటికీ మరువలేమని తెలిపారు. రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా పేదలందరికీ ఒకే చోట అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించేందుకు రాష్ట ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయల



వ్యయంతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తూ కొత్త విద్య యుగానికి నాంది పలుకుతున్నట్లు అన్నారు. డైట్ చార్జీలను, కాస్మెటిక్ చార్జీలను పెంచడం జరిగిందని గుర్తు చేశారు . అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నా రు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలు. వారి చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. ప్రతిభావంతులుగా మనందరినీ తీర్చిదిద్దిన గురువులను ఈరోజు స్మరించుకోవడం చాలా ఆనందాన్నిస్తుందని పేర్కొన్నారు. గతంలో టెక్నాలజీ అంతంత మాత్రంగా ఉండేది ప్రస్తుతం టెక్నాలజీ ఉపయోగించి ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా పిల్లల అటెండెన్స్ తో పాటు ఉపాధ్యాయుల



అటెండెన్స్ కూడా ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని, దీనివల్ల పారదర్శకంగా విద్యాబోధన అందించవచ్చని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధనలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంపొందించుటకు ప్రతి స్కూళ్లలో కంప్లైంట్స్ బాక్స్ తో పాటు ఆరోగ్య రక్ష కార్డులను ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండుటకు ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దీని ఆధారంగా విద్యార్థుల పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు.పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ గౌరవ మర్యాదలు నేర్పేవారు టీచర్లేనని, అలాంటి క్రమశిక్షణ తో విద్య బోధన అందించే టీచర్లను ఉత్తమ టీచర్లుగా ఎంపిక చేసి వారికి అవార్డులు అందించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి



మాధవరెడ్డి మాట్లాడుతూ నేడు ఈ స్థానంలో ఉండడానికి కారణం విద్యను అందించిన గురువులేనని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జీవిత చరిత్ర మనందరికీ ఆదర్శం అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని, ఉపాధ్యాయుల పిల్లలు ప్రభుత్వ పాఠశాల్లో విద్యాభ్యాసం చేసినట్లయితే విద్య పై నమ్మకం కలిగి పిల్లల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంగ్లీష్ మీడియం బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరు శాతం పెంచుటకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని దీనికి ఉపాధ్యాయ సంఘాలు బాధ్యత వహించాలని కోరారు.అనంతరం వరంగల్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 62 మందిని అతిథుల చేతుల మీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి,జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఈఓ రంగయ్య నాయుడు,స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ,జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి,జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ,కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్,జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి గారే కృష్ణమూర్తి,సెక్టోరియల్ అధికారి విజయ్ కుమార్ మరియు వేణుగోపాల్,మండల విద్యాశాఖ అధికారులు,సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, అవార్డు గ్రహీతలు,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ భవిష్యత్తుకు దిక్సూచి ఉపాధ్యాయుడే

**జిల్లాను ఎస్ఎస్సి ఫలితాలు మొదటి స్థానంలో ఉంచినందుకు అభినందనీయం**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**12 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):దేశ భవిష్యత్తుకు దిక్సూచి ఉపాధ్యాయుడే నని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మహబూబాబాద్ లో సమీకృత కలెక్టర్ సముదాయం లో ని మీటింగ్ హాల్లో గురుపూజోత్సవం జిల్లా విద్యాశాఖ అధికారి హెచ్ వి ఎన్ పి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, లు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంలో మన జిల్లా ఎస్ఎస్సి ఫలితాల్లో మొదటి స్థానం





సాధించినందుకు ఉపాధ్యాయులు అందరికీ అభినందనలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒక పుస్తకం మనసును మార్చగలదు.!! కానీ ఒక ఉపాధ్యాయుడు జీవితాన్ని మార్చగలడు.అని మన దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులను ఆ భవిష్యత్తుకు సిద్ధం చేసే శక్తి, ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ,అందుకే ఉపాధ్యాయుల వృత్తి అత్యంత పవిత్రమైనది, ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పేవాడు మాత్రమే కాదు, ఆయన ఒక మార్గదర్శకుడు, ప్రేరణ శక్తి,సమాజ నిర్మాత,ఒక విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి, ఉపాధ్యాయుల కృషి ఎప్పుడూ ఉంటుందని , అందుకే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించి, సమాజంలో ముందుకు నడవాలి అని తెలిపినారు.ముఖ్య అతిథి గౌరవ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, మాట్లాడుతూ మన మొదటి గురువు మన తల్లిదండ్రులు తరువాత ఉపాధ్యాయులు. ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన 12 మంది ఉత్తమ ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులను కలెక్టర్ కుమార్ సింగ్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, సన్మానించారు.ఈ కార్యక్రమం లో శ్రీరాములు, అప్పారావు, సంతోష్, ఆజాద్, పూర్ణ చందర్, ఉమామహేశ్వర్, సతీష్, శ్రీనివాస్ మరియు వివిధ మండలాల ఎం ఈ ఓ లు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెం బర్ 5,మేజర్ న్యూస్ (సూర్య): మరిపెడ మోడల్ స్కూల్ లో టిజిటి సైన్స్ ఉపా ధ్యాయుడు కట్ట నాగార్జున జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు కు ఎంపికయ్యా రు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ గతం లో నెల్లికుదురు మోడల్ స్కూల్ లో రెండు వేల మొక్కలు నాటి నట్లు తెలిపారు. మూడుసార్లు స్టేట్ లెవెల్ లో సైన్స్ ఫెయిర్ లోవెళ్ళామన్నారు. టి ఎస్ సి సి నుండి రెండు లక్షల 50 వేలు క్యాష్ ప్రైస్ పొందినట్లు తెలిపారు.అటల్ ల్యాబ్, పిఎంసి, రావడంలో తాను ముఖ్యపాత్ర పోషించినట్లు తెలిపారు. పాఠశాలలో 100 శాతం మంది పిల్లల్ని చేర్చుటలో సక్సెస్ అయ్యామన్నారు. ఉత్తమ సేవలకు గుర్తించి జిల్లా ఉత్తమ అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అత్తర్ టీచర్ల బృందం తో పాటు పలువురు ఉపాధ్యాయులు నాగరాజును అభినందించారు.

# వరించిన అదృష్టం.. లక్కీ డ్రా లో ఎల్ఈడి టీవీ సిల్వర్ కాయిన్స్ సొంతం



గోవిందరావుపేట, సెప్టెంబర్ 5 (మేజర్ న్యూస్ సూర్య) : గణపతి నవరాత్రి ఉత్సవాలు కొంతమంది భక్తులకు అదృష్టాన్ని తెచ్చిపెట్టాయి. మండలంలోని చల్వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రుల సందర్భంగా ఆ ఉత్సవ కమిటీ లక్కీ డ్రా పేరుతో ఎల్ఈడి టీవీ, సిల్వర్ కాయిన్స్ లను శుక్రవారం అందజేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 116 రూపాయలతో కూపన్ తీసుకున్న వ్యక్తులకు ఎల్ఈడి టీవీ, సిల్వర్ కాయిన్లు ఇస్తామని ఉత్సవ కమిటీ వారు ప్రకటించారు. ఈ క్రమంలో పలువురు భక్తులు కూపన్లను తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే శ్రీ మహాగణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చల్వాయిలోని పోచమ్మ వీధిలోగల శ్రీ చత్రపతి శివాజీ యువసేన వారి ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల నుంచి నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా భక్తుల కోసం లక్కీ డ్రాను ఏర్పాటు చేయడం జరిగింది. లక్కీ డ్రాలో పాల్గొన్న సభ్యులందరి సమక్షంలో మన పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ చేతులమీదుగా లక్కీ డిప్ ద్వారా విజేతలను ప్రకటించడం జరిగినది. విజేతలుగా కందకట్ల అవ్యాన్ , ఎల్ఈడి స్మార్ట్ టీవీ, లింగాల వేణు, 10 గ్రామ్ లక్ష్మీ సిల్వర్ కాయిన్, కొన్నే శివశంకర్ 5 గ్రాముల లక్ష్మీ సిల్వర్ కాయిన్ లను శుక్రవారం అందజేశారు. కాగా బహుమతులు ప్రధానం చేసిన పసరా ఎస్సై అచ్చ కమలాకర్ ను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.







## ఎస్ ఐ ని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

వర్ధన్నపేట సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వర్ధన్నపేట ఎస్ ఐ సాయి బాబు ను శుక్రవారం మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల తండాల్లో గుడుంబా బెల్ట్ షాపులు రాత్రి పగలు లేకుండా నిర్వహించడంతో యువత మత్తుకు బానిసలు అవుతున్నారని తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎలికట్ట ప్రభాకర్ మాదిగ. ఇలబెల్లి అబ్రహమ్ మాదిగ. ఇలబెల్లి సురేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణి చేయూత

గోవిందరావుపేట, సెప్టెంబర్ 5 (మేజర్ న్యూస్ సూర్య): మోట్లగూడెం గ్రామానికి చెందిన వర్షం సమ్మక్క అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబాన్ని శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ కళ్యాణి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికీ ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనమేరకు ములుగు జిల్లా కేంద్రం మోట్లగూడెం గ్రామానికి చెందిన కురుసం సమ్మక్క ఇటీవలే అనారోగ్యంతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికీ 50 కేజీల బియ్యం అందించి వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులున్నా కాంగ్రెస్ పార్టీ మేము అందరం మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో అలుగువెల్లి కన్నయ్య, సమ్మయ, ఈక శేషు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్థులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## మహ్మద్ ప్రవక్త జీవితం ఆదర్శనీయం

### మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్

గీసుగొండ సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): మహ్మద్ ప్రవక్త బోధించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధి జాన్ పాక్ లో జరిగిన మహమ్మద్ ప్రవక్త జన్మించిన మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో స్థానిక 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమ,త్యాగం ఇతరులకు సేవ చేసే గొప్ప సందేశాన్ని అందించిన మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కన్నాయిగూడెం, సెప్టెంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య): ముప్పనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గురువుల నుండి చక్కని జ్ఞానాన్ని సంపాదించి మంచి భవిష్యత్తును ఏర్పారచుకోవాలని కొనియాడారు.పిల్లలు గురువులను ఉద్దేశించి చక్కని గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ మరియు ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమం విజవంతంగా జరుపుకోవడం జరిగింది.

## పెద్ద గొల్లగూడెం వినాయక లడ్డుకు 83,516



వాజేడు సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని పెద్ద గొల్లగూడెం గ్రామంలో వరసిద్ధి వినాయక ప్రతిమ వద్ద లడ్డువేలం భారీగా పలికింది అదే గ్రామానికి చెందిన వాదం సురేష్ 83,516 రూపాయలతో స్వామివారి లడ్డును దక్కించుకున్నారు. మండలంలోని ఎక్కువ ధర పలికిన ఏకైక వరసిద్ధి వినాయక ప్రతిమగా గొల్లగూడెం నిలిచింది ఈ కార్యక్రమంలో సందీప్ ,కిషోర్, లక్ష్మణ్,పవన్ సాయి,పవన్,రంజిత్,రామకృష్ణ, శ్రీకాంత్,రాజేష్, మహేష్, వెంకటేష్, భాను,రాంబాబు, విజయ్, తారక్, విక్రమ్, కృష్ణబాబు, సురేష్, కిరణ్నరేష్. మరియు మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గంగమ్మ ఒడిలోకి... గణపయ్య



**గణపసముద్రం వద్ద నిమజ్జన ఏర్పాట్లు**

**నవరాత్రుల అనంతరం నిమజ్జనం చేస్తున్న భక్తులు**

**ఏర్పాట్లను పర్యవేక్షించిన తాసిల్దార్ ఎంపీడీవో ఎస్ఐ**

**సాయంత్రం నాలుగు గంటల నుండి ప్రారంభమైన నిమజ్జోత్సవం**

గణపురం, సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: నవరాత్రులు పూజలందుకున్న గణపతులను శుక్రవారం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. గణపురం గణప సముద్రం సరస్సు వద్ద ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఫ్లోట్ ఇనుప డ్రమ్ములపై వెదురు బొంగులతో తెప్పను నిమజ్జనం కోసం ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చే విగ్రహాలను ఫ్లోట్ పై పెట్టేందుకు కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి అధికారుల సౌజన్యంతో క్రేన్ ను ఏర్పాటు చేశారు. బురకాయల గూడెం వైపు సరస్సు లోతుగా ఉండడంతో క్రేన్ తో విగ్రహాలను తెప్పపైకి తరలించి తాడు సాయంతో సింగరేణి రెస్క్యూ టిమ్ బృందం సరస్సు లోపలి వరకు తీసుకెళ్లి నిమజ్జనం చేస్తున్నారు. గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో, ఎల్ భాస్కర్ ఎస్ఐ రేఖ అశోక్ లు సరస్సు వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందిని ఏర్పాటు చేశారు. నిమజ్జన ప్రాంతంలో



ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది.





## ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో గణప సముద్రం వద్ద ఫ్లోట్ ఏర్పాటు

గణపురం,రూరల్ సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: మొట్టమొదటిసారి గణప సముద్రం సరసు వద్ద గణపతుల నిమజ్జనోత్సవానికి ఇరిగేషన్ శాఖ భూపాలపల్లి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ప్రత్యేక చొరవతో రూ 35 వేలతో ఫ్లోట్ వెదురు బొంగులు ఇనుప డ్రమ్ములతో ఏర్పాటు చేశారు. చెరువు లోతు తక్కువగా ఉండడంతో





విగ్రహాలను లోపలికి తీసుకెళ్లడం కష్టంగా మారడంతో వరంగల్ నుండి ప్రత్యేకంగా ఫ్లోట్ ను తయారు చేసే సిబ్బందిని రప్పించి సరస్సు వద్ద తయారు చేయించారు. ఐబి డిఈఈ వరుణ్, ఏఈ శ్రీనివాసుల ఆధ్వర్యంలో సిబ్బంది ఫ్లోట్ న్ తయారు చేయించారు. దీంతో భారీ విగ్రహాలు కూడా క్రేన్ సాయంతో ఫ్రోట్ పై పెట్టి సరస్సు లోపల నిమజ్జనం చేశారు.



## గణిత శాస్త్ర లెక్చలర్ పసునూరి మహేందర్ రెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జఫర్ గడ్, సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల ఇన్చార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి ని హనుమకొండ లోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతహాగా గణితశాస్త్ర లెక్చరర్ గా కాలేజీ ప్రిన్సిపాల్ గా కాలేజ్ డైరెక్టర్ గా కొనసాగుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకొస్తున్నాడని అని కొనియాడారు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి స్టాండింగ్ కమిటీ చైర్మన్ మరపాక రవి , స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి అనంతపురం కమలేష్ , ధర్మసాగర్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మండల విద్యాధికారిగా తేజావత్ వెంకటేశ్వర్లు



వాజేడు సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య ; భారత మాజీ రాష్ట్రపతి సర్వే పల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన ఉత్సవంలో ములుగు జిల్లా ఉత్తమ మండల విద్యాధికారిగా వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర్లు ను ఉత్తమ మండల విద్యాధికారిగా ఎంపిక చేసి సత్కరించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారంలో విధులు నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నూనవత్ శ్రీకాంత్ ఉత్తమ జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా ఎంపిక చేయడం జరిగింది ఉత్తమ మండల విద్యాధికారిగా మరియు ములుగు జిల్లా సాంఘిక శాస్త్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేయడం తో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తాటికొండలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 05,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో ముస్లిం యువత ఆద్వర్యంలో ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు మిలాద్ ఉన్ నబీ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఈ రోజు చాలా గొప్ప రోజు ముహమ్మద్ ప్రవక్త స్ఫూర్తిగా తీసుకుని ముస్లిం సోదరులు మంచి మార్గంలో నడవాలని కోరారు.యువకులు అందరూ కలిసి ఈ కార్యక్రమం లో పాల్గొనడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తదనంతరం బైక్ ర్యాలీ అలాగేఅన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మగ్దూం అలి, సలీం, ఖమర్, గాయాజ్ మొహసిన్ అలి, అరాఫత్, ఆజం, షాహిద్,అమీర్ అలి , మతిన్ అలి, అమీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# శోభయామానం... నిమజ్జనోత్సవం



### అట్టహాసంగా వినాయక నిమజ్జనం

### వెళ్లి రావయ్యా వినాయక అంటూ వీడ్కోలు

### గణనాథుల నిమజ్జనం వేల ప్రత్యేక పూజలు

కాటారం, సెప్టెంబర్ 05, మేజర్ సూర్య న్యూస్: మండల వ్యాప్తంగా శుక్రవారం వినాయక నిమజ్జనోత్సవం అట్టహాసంగా కొనసాగింది. తొమ్మిది





రోజులపాటు పూజలు అందుకున్న వినాయకుడికి వెళ్లి రావయ్యా వినాయక అంటూ సాగనంపి నిమజ్జనం చేశారు. నిమజ్జన వేల మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుల ముందు యువత, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ నృత్యాలు చేశారు. అనంతరం గణనాథులను కాళేశ్వరం లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు.

# శ్వేతార్క గణపతి దేవాలయంలో పూర్ణాహుతి

### నేడు గణపతి దీక్షల విరమణ

వరంగల్ లీగల్: సెప్టెంబర్ 5: మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవ, కళ్యాణం వేడుకల్లో భాగంగా 16 రోజుల పాటు విశేషంగా నిర్వహించిన క్రమంలో శుక్రవారం విశేష హోమ కార్యక్రమాల పూర్ణాహుతిని దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ ,మహతి దంపతులు, కులకర్ణి మహేష్ శర్మ, జోషి మల్లికార్జున్ శర్మ, గజవాడ అనంత చార్యుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం నవరాత్రి ఉత్సవ మండప కలశ జలాలను భక్తులకు సంప్రోక్షణ చేశారు. సాయంత్రం ఏడు గంటలకు శ్వేతార్క గణపతి స్వాముల వారి పెద్ద కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో శనివారం ఉదయం 6 గంటల నుండి గణపతి దీక్ష విరమణ



ఇరుముడి కార్యక్రమం మొదలవుతుందని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో గణపతి దీక్ష స్వాములు, దేవాలయ కార్యకర్తలు, సుదూర ప్రాంతాల నుండి భక్తులు తదితరులు హాజరయ్యారు.







### వర్కర్ల జీతాలు చెల్లించకుండా ఎత్తేసిన ఫెరియాడో రిసారట్స్ యాజమాన్యం పై చర్య తీసుకోవాలి

### స్థానిక ఎస్ఐకి ఫిర్యాదు

### సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్

తాడ్వాయి సెప్టెంబర్ 05మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ పరిధిలో తాడ్వాయి,మేడారం, వాజేడు,ములుగు,టూరిజం హోటల్ లను ఫెరియాడో రిసారట్స్ యాజమాన్యం లీజుకు తీసుకుని ఈనెల 4న రాత్రికి రాత్రే వర్కర్ల కు మూడు నెలల వేతనాలు చెల్లించకుండా ఎత్తేసి సామాన్లు సర్దుకొని వెళ్లిపోయిన ఫెరియాడో ఎండి సిద్ధార్థ పై తగు చర్యలు తీసుకొని కార్మికుల మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేరియాడో రిసారట్స్ లో వర్కర్లను కలిసి వారితో మాట్లాడిన అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కి ఫిర్యాదు చేశారు.ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకొని ఈ రకంగా వర్కర్ల జీతాలు చెల్లించకుండా అర్ధరాంతరంగా వెళ్లిపోయిన పెరియాడో సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.టూరిజం హోటల్ లను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడపాలని, ప్రస్తుతం పని చేస్తున్న వర్కర్లనే కొనసాగించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.లేనిచో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్కర్లు అరవింద్,అనిల్,ప్రేమ్, రమేష్,భాను ప్రకాష్,విజయేందర్ రెడ్డి,కొలుకుల సమ్మయ్య, ఆత్మూరి సమ్మయ్య, రాజు,ముకుందం,గొంది సమ్మయ్య ,పవన్,మౌనిక, స్వాతి,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

### నిమజ్జనోత్సవం వద్ద సింగరేణి రెస్క్యూ టీం, సెక్యూరిటీ బృందం సేవలు



గణపురం,రూరల్ సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: గణపతి నిమజ్జనోత్సవం సందర్భంగా గణపసముద్రం సరస్సు వద్ద సింగరేణి రెస్క్యూ టీం, సెక్యూరిటీ బృందాలు శుక్రవారం ప్రత్యేక సేవలందించాయి. ప్రతి సంవత్సరం 8 మందితో కూడిన రెస్క్యూ టిమ్ బృందాలు సరస్సు వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. భారీ సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి వస్తుండడంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రెస్క్యూ టిమ్ బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లోట్ పై సరస్సులోకి తీసుకెళ్లి నిమజ్జనం చేస్తున్నారు.



# గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
### ధర్మవాహిని గణేష్ ఉత్సవ కమిటీ కార్యక్రమంలో
### పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారంతో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగియగా నవరాత్రుల అనంతరం గణనాధులను నిమజ్జనానికి తరలించే క్రమంలో భూపాలపల్లి పట్టణంలోని స్థానిక అంబేడ్కర్ సెంటర్ లో శుక్రవారం రాత్రి ధర్మవాహిని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా





కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే హాజరయ్యారు. నవరాత్రులు పూజలందుకొని వివిధ ప్రాంతాల నుండి వస్తున్న గణనాధుల నిమజ్జన శోభాయాత్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే మెమొంటో లను అందించి, శాలువాలు కప్పి సన్మానం చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ఎమ్మెల్యే , కలెక్టర్ ఎస్పీ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ప్రజలంతా గణనాధుని ఆశీస్సులతో ఆనందంగా, సౌభాగ్యంతో ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించి, ఉత్సవాల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.





# రోడ్డు నిర్మాణకై రూ.100 కోట్ల కేటాయించాలి

### యాకన్న గూడెం నుంచి -వెంకటాపురం వరకు
### సిపిఐ(ఎం ) పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర

వెంకటాపురంనూగూరు ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్ : జయప్రదం చేయాలని పిలుపు దరిద్రంగా తయారైన భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారిపై ఏకన్నగూడెం నుంచి వెంకటాపురం వరకురూ. 100 కోట్లు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని మనం చేస్తూ నేడు రేపు మండల కేంద్రంలో సిపిఐఎం ఆధ్వర్యంలో పాదయాత్రలు చేయనున్నట్లు ఈ పాదయాత్రలకు రాజకీయాలకు అతీతంగా పార్టీ నాయకులు పాల్గొని సహకరించాలని సిపిఎం మండల కార్యదర్శి గ్యానం నం వాసు కోరారు. శనివారం మండల కేంద్రంలోని యాకన్నగూడెం వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్రకు సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి రెడ్డి




సాంబశివ హాజరవుతారన్నారు. యాకన్నగూడెంలో ప్రారంభమైన ఈ పాదయాతత్ర మధ్యాహ్నాం కి సూరవేడు చేరుకుంటుందన్నారు. సాయంత్రం ఆలుబాక కు చేరుకుంటుంది. ఆదివారం ఆల్బాక నుండి ప్రారంభమైన పాదయాత్ర సాయంత్రం వెంకటాపురం మండల కేంద్రంలో ముగుస్తుంది. ఈ ముగింపు సభలో మాజీ ఎమ్మెల్యే సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతారు. పాదయాత్ర లో రాజకీయాలకతీతంగా రాజకీయ నాయకులు పాల్గొనాలని కోరారు.

## వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 05):- జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.నవరాత్రులు ప్రత్యేక పూజలు చేసి గణనాథుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు.వినాయక నవరాత్రి చివరి రోజులో బాగంగా కాలనీలోని చిన్నారులు గణేష్ మండపం వద్ద, వివిధ వేషాధారణ వేసి అందరినీ అలరించారు.చిన్నారులు వేసిన వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి.తొమ్మిది రోజులు స్వామివారికి వివిధ రకాల పూజలు,ప్రసాదాలు,నైవేద్యాలు సమర్పించారు.చిన్నలకు పెద్దలకు ఆట పోటీలు నిర్వహించారు.గెలుపొందిన వారికి కమిటీ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు.స్వామి వారి వద్ద ఉట్టి కార్యక్రమం నిర్వహించి గణనాథుడిని గంగమ్మ ఒడికి కాలనీవాసులు సాగనంపారు.

## అన్నదాన కార్యక్రమంలో డిసిపి



జనగామ టౌన్ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ గణేష్ మండపం వద్ద నేడు వైభవంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా జనగామ జిల్లా డిసిపి రాజమహేంద్ర నాయక్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీకౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, కిరణ్, రమేష్ ప్రభాకర్, వినయ్, రాజు, పవన్, శ్రీకాంత్, చారి, రమణ, నిఖిల్ బాల ఆదిత్య, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు





జనగామ టౌన్ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య జనగామ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మిలాద్ ఉన్ నబీ సాస్ జయంతి సందర్భంగా హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనగామ డిసిపి రాజా మహేంద్ర నాయక్ ఈ రక్త శిబిరానికి సుమారు 50 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు వారికి సర్టిఫికెట్స్ అందచేసిన డిసిపి ఈ నేపథ్యంలో సిపిఐయస్ఐయస్ సలహాదారులు దళితరత్న మల్లిగారి రాజు 96వ సారి రక్తదానం చేసి మానవత్వానికి ప్రతికగా తన ఖ్యాతిని చాటించుకున్నారు ఈ సందర్భంగా జనగామ డిసిపి వారిని అభినందించి రాబోయే తరానికి మార్గదర్శకంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సేవ గుర్తింపు పొందుతుందని వారిని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో మచ్చ కుమార్ యాకూబ్ పాషా అజర్ తదితరులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



పాలకుర్తి సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య) పేద మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జీఎస్టి భారాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల శాఖ అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు వాడే పెన్సిల్లు, పెన్నులు, పుస్తకాలు అదేవిధంగా, పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లకు వాడుతున్న సిమెంటు, స్టీలు అదేవిధంగా మధ్యతరగతి ప్రజలు వాడే నిత్యవసరాల పైన జీఎస్టి భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పార్లమెంటు లో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ చేసేందుకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి ప్రజలు రుణపడి ఉంటారని, నరేంద్ర మోడీ గారికి పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసు అని వారు అనుభవించి వచ్చారు కావున కష్టాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ మోడీ గారు ముందు ఉంటారని అన్నారు నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం మాత్రమే కాదు అని పేద ప్రజల గుండెల్లో వారి గుడి కట్టారు అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కదుదుల నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, నాయకులు సూడిద యాకన్న పాల్గొన్నారు.

# లంబాడి వ్యతిరేకుల దిష్టిబొమ్మ దగ్ధం

- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగిస్తే ఖబర్దార్
- లంబాడి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు మహేందర్ నాయక్



పెద్దవంగర, సెప్టెంబర్ 5,( సూర్య న్యూస్): లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగిస్తే ఖబర్దార్ అని, లంబాడి వ్యతిరేకుల దిష్టిబొమ్మలను లంబాడి ఐక్యవేదిక సంఘాల నాయకులు దహనం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో లంబాడి జాతిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే కుట్ర చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మాజీ ఎంపీ సోయం బాబూరావు దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా లంబాడి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు మహేందర్ నాయక్ మాట్లాడుతూ ఇటీవల ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, ఎంపీ సోయం బాబూరావులు పిటిషన్ వేయడం, లంబాడి జాతిని అవమానించడమేనని, రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితమైన కుట్రలకు తెరలేపిందని, భారత రాజ్యాంగం ఎస్టీల రిజర్వేషన్ ను ఆర్టికల్ 342 ప్రకారమే లంబాడి జాతిని ఎస్టీ జాబితాలో చేర్పించడం జరిగిందని అన్నారు. లంబాడి, కోయ జాతుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని దీనిని ప్రతి ఒక్క లంబాడి బిడ్డ కుట్రలను తిప్పుకొట్టాలని, ప్రభుత్వంపై ప్రజాస్వామిక యుద్ధాన్ని ప్రకటిస్తున్నామని, ఈ నెల 9న వరంగల్ లో లంబాడి సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని, లంబాడీలు ఈ ర్యాలీకి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యవర్గ సభ్యుడు లకావత్ వెంకట్ నాయక్, లకావత్ సురేష్ నాయక్, నాగరాజు నాయక్, పెద్దవంగర మండల బంజారా ముఖ్య నాయకులు జాటోత్ వెంకన్న నాయక్, ధరావత్ రాజేందర్ నాయక్, బుజ్జి నాయక్, భీమా నాయక్, బాలు నాయక్, రవి నాయక్, సీతారాం నాయక్, పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



పెద్దవంగర, సెప్టెంబర్ 5, (సూర్య న్యూస్) : కొత్త జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలందరికీ లాభం చేకూర్చిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్టొజు భాస్కరాచారి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనగాం జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయమని,పేద ప్రజలు వాడుకునే నిత్యవసరాల వస్తువులపై జిఎస్టిని తగ్గించడం హర్షించదగ్గ విషయమని, జిఎస్టిని తగ్గించడంతో దేశ ప్రజలందరికీ ఎంతో లాభం చేకూరుతుందని, విద్యార్థుల నుండి రైతుల వరకు, వ్యాపారుల నుండి వినియోగదారుల వరకు ఊరట లభించనుందని, బిజెపి శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి ముద్రబోయిన రాము, బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్, నాయకులు తలారి సోమన్న, శ్రీను, శ్రీకాంత్, బాలు, అశోక్, సాంబరాజు, రాజు, కిరణ్, గణేష్ పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీ



**జనగామ టౌన్ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య** టీం యువశక్తి వారియర్స్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న శ్రీ (మట్టి) గణపతి నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా, ఈ రోజు అర్చకులు శ్రీ మయోజు ప్రవీణ్ ఆచార్యులు మరియు అర్చక బృందం సమక్షంలో శ్రీ లక్ష్మీ గణపతి హెూమం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డీసీపీ రాజా మహేంద్ర నాయక్ ఎసీపీ పండరి చేతన్ నితిన్. శ్రీమతి సుహాసిని , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (డీఆర్వో)విశేషంగా విచ్చేసి, కార్యక్రమాన్ని శోభాయమానంచేశారు.కార్యక్రమాన్ని టీం యువశక్తి వారియర్స్ సభ్యులు అన్నం సత్యపాల్ (సీసీ టు అడిషనల్ కలెక్టర్), కాదునూరి హరీశ్, ఇట్టబోయిన సందీప్, ఆకుల సందీప్, సిరికొండ మహేష్, వడ్డాలపు జగదీష్, పొన్నాల కృష్ణ, కావేరి సందీప్, కొత్తపల్లి పరమేష్, బండపల్లి శ్రవణ్, యెడ్ల క్రాంతి, కావటి అశోక్, పుట్ట నరేష్, కొత్తపల్లి వినయ్, డేగల శ్రీకాంత్, వడ్డాలపు దీపక్, వడ్డాలపు కార్తీక్, వడ్డాలపు లిఖిత్, జనగాం ప్రశాంత్, పెద్ది రాజు, వడ్డాలపు నితీష్, అజయ్, కాసుల విజయ్ దేశ్ సమన్వయించారు.అలాగే వార్డు పెద్దలు వడ్డాలపు రాజేందర్, చిగురు మాధవ్ కుమార్, అన్నం వాసు, వడ్డాలపు రాము, శ్యామ్, హరికృష్ణ, పిట్టల నరేందర్, పేర్నిస్వరూప రామాంజనేయులు, తిరువాయిపాడి అండాలు, తూముగంటి రాజేష్, వలబోజు సురేందర్ మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

## - బిజెపి మండలఅధ్యక్షులు చందురాజు



నెల్లికుదురు సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) నిత్యావసర వస్తువుల ధరలను,ఆరోగ్యం, విద్యారంగం, వ్యవసాయరంగం ఆటోమొబైల్ ఎలక్ట్రిక్స్ వస్తువులపైకేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో భారతీయ జనతా పార్టీ నాయకులు హర్షంవ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోభారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దసరా దీపావళి పండుగలకానుకగా కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై జిఎస్టి తగ్గించడంప్రజలపై భారాన్ని తగ్గించడం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ ముస్తఫా,మండల ప్రధాన కార్యదర్శులు రాసయాకి రెడ్డి,జాటోత్ యుగంధర్,మండల ఉపాధ్యక్షులు కుక్కల ఐలయ్య,బీజేవైఎంప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శివసాయిగౌడ్,టౌన్అధ్యక్షులు సలుగు ప్రవీణ్ కుమార్,గ్రామ భూత్అధ్యక్షులు గుగులోతు సుధాకర్, జిలకర యాకన్న, తోట సురేష్, నిమ్మకంటి యాకన్నా, జల్లకయాకన్న, గోపగాని శ్రీను,కనుకుంట్ల శ్రీకాంత్,తాళ్లపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా మిర్యాల రమేష్



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 05):-** సెప్టెంబర్ 5 గురు పూజోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ గా పనిచేసి ఆగస్టు 31వ తేదీన పదవీ విరమణ పొందిన మిరియాల రమేష్ మూడు దశాబ్దాలకు పైగా తన ఉత్తమ విద్యా బోధనతో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దునందుకు మరియు తను ఏర్పాటు శాలలో పనిచేసిన ఆ పాఠశాలలోని మౌలిక వసతుల అభివృద్ధికి దాతలను ప్రోత్సహిస్తూ నిధులను సమకూర్చినందుకు గాను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం శిల్పకళా వేదిక లో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొల్లం మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు బొగ్గారపు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎండి జలీల్ రాష్ట్ర బాధ్యులు కేశవ రెడ్డి షఫీ అహ్మద్ పాల్గొన్నారు.

# నిమజ్జనోత్సవంలో యువత సందడి

## - కోలాహలంగా సాగిన శోభాయాత్ర
## - ముగిసిన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు





**చెన్నారావుపేట సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య** చెన్నారావుపేట మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో నిమజ్జనవేడుకలు కన్నుల పండువగా సాగాయి. తొమ్మిది రోజులుగా మండపాల్లో పూజలు అందుకున్న వినాయకుడు శుక్రవారం నిమజ్జనానికి తరలివెళ్లారు. ఉత్సవాల్లో యువత, పిల్లలు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ ఏడాది ఐదు అడుగుల నుంచి పది అడుగుల వరకు వినాయక ప్రతిమలు ఏర్పాటు చేశారు. వివిధ వేషధారణలు ధరించి భక్తులను ఆకట్టుకున్నారు. బాణసంచా కాలుస్తూ, రంగులు చల్లుకుంటూ, డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో ఊరేగింపుగా వినాయక ఘాట్‌కు వెళ్లారు. 'గణపతి బొప్పా మోరియా' అనే నినాదాలు చేశారు. రహదారులన్నీ జనంతో కిటకిటలాడాయి. సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగులు, యువత నిమజ్జనాన్ని వీక్షించడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. వినాయక ప్రతిమలు నిమజ్జనం చేసే చెరువుల దగ్గర ఎస్ఐ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులను ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాలు సక్రమంగా జరిగే విధంగా ఏర్పాట్లు చేశారు..

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ





**కమలాపూర్ సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య :-** కమలాపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటీలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యం పై అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ,మలేరియా వంటి కేసులు ఏమైనా నమోదు అయ్యాయా అని డ్యూటీ డాక్టర్ వరుణ్ మాధవ్ ను అడిగి తెలుసుకున్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్యం అందించాలని కోరారు. ఓ.పి వివరాలను డ్యూటీ డాక్టర్ ను అడుగగా రోజుకు 100 నుండి 200 మధ్య ఓ.పి వస్తుందని తెలిపారు. అనంతరం శుక్రవారం ఆసుపత్రిలో డెలివరీ అయిన మహిళ వద్దకు వెళ్లి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి అని వేలకు వేలు ఖర్చు చేసి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని డెలివరీ అయిన మహిళకు వారి బంధువులకు డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ శిభ,మేల్ నర్సింగ్ ఆఫీసర్ సుమన్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలభిషేకం



**తరిగొప్పుల సెప్టెంబర్ 5 మేజర్ మేజర్ న్యూస్ సూర్య :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణ వలన పెద మధ్యతరగతి వారికి ఆర్థిక భారం తగ్గుతుందని తరిగొప్పుల మండల బిజెపి మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు దేశ ప్రధాని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ జీఎస్టీ విషయంలో పేదల సంక్షేమ కోసమే పాటుపడుతుందని ట్రాక్టర్లు డ్రిప్ ఇరిగేషన్ వ్యవసాయ యంత్రాలపైన 18% నుండి 5% తగ్గించడం ఎంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు సాధారణ కుటుంబం నుంచి రైతు వరకు అందరికీ ఉపయోగపడుతుందని ప్రజల జీవన ప్రమాణం మెరుగుపరచడమే బిజెపి ప్రభుత్వమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఏడెలి రాంనసిమారెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు పబ్బోజు రాం బ్రహ్మచారి కొన్ని రాజు యువమోర్చా అధ్యక్షులు చిలువేరు వెంకటేష్ గౌడ్ కావటి రాజు కలకుంట్ల రాజేందర్ రవి సాంబరాజు అంకం నాగభూషణం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునిగా జి.సుందర్



**చెన్నారావుపేట సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య..** వరంగల్ లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన వరంగల్ జిల్లాస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గజవెల్లి సుందర్ సత్కారం పొందినట్లు ఉప్పరపల్లి ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, నగర మేయర్ గుండు సుధారాణి, డిఇఓ రంగయ్య నాయుడు, జిల్లా సెక్టోరియల్ అధికారులు సుజన్ తేజ, డిసి ఈ బి సెక్రెటరీ కృష్ణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, ఎంఈఓ సరళ చేతుల మీదుగా అవార్డును పొందినట్లు తెలిపారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేకమంది విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిట్లు ఎంపిక కావడంలో గైడ్ టీచర్ గా సుందర్ వ్యవహరించారన్నారు. ఉప్పరపల్లి పాఠశాలలోని సివి రామన్ సైన్స్ క్లబ్ ద్వారా విద్యార్థులకు సైన్స్ విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు, పలు కృత్యాలను తయారు చేయించారన్నారు. గతంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియూఎస్ వరంగల్ జిల్లా శాఖ నుండి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము, డిజిటియు సంఘము నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము సుందర్ అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సునీత, శశిధర్ ,సంతోష్ కుమార్ ,పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్ ,సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి, కే మాధవి, వర్థెల్లి సతీష్ కుమార్, రమాదేవి వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగొని స్వప్న,హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.




# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాజ్యలక్ష్మి



**చెన్నారావుపేట సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య :** మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో బయోసైన్స్ సిఆర్టిగా విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ శెట్టి రాజ్యలక్ష్మి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. ఈ మేరకు శుక్రవారం వరంగల్ ఆకుతోట కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సత్య శారద, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఓ మెట్టుపల్లి జ్యోతి, తోటి ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపాలి

## - మండల అధ్యక్షుడు సిద్దన రమేష్



**చెన్నారావుపేట సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య..** చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామంలో లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ బాపునగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా రాజేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు ..ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బాపునగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధవత్ రాజేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాటోతు బాలు, ప్రధాన కార్యదర్శి గా భూక్య రాజు మరియు నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.....ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నా పై నమ్మకంతో రెండవ సారి అవకాశాన్ని ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకి కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ మొగలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, మండల ఉపాధ్యక్షులు ఈర్యా నాయక్,, కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న,మాజీ ఎంపిటిసి రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్, మాజీ సర్పంచ్ లు భద్రు నాయక్, మెగ్య నాయక్ రాంచందర్, శంకరం తండా గ్రామ అధ్యక్షులు హనుమా నాయక్ ముఖ్య కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మాజీ ఉపసర్పంచ్‌తో సహా 10 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

## - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన దొంతి మాధవరెడ్డి..

**చెన్నారావు పేట సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య** చెన్నారావుపేట మండలం 16 చింతల్



తండ కు చెందిన మాజీ ఉప సర్పంచ్ గూగుల్ నంద నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షులు సిద్ధన రమేష్ ఆధ్వర్యంలో. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో 10 కుటుంబాలతో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు జి నర్స్, బోండా స్వామి,జి శీను,జి బద్రు,మాలోత్ కిషన్ మాలోత్ నరసింహ,మాలోత్ విజేందర్,గుగ్గులోతు మణి,గుగ్గులోతు పవన్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వున్నారు. ఈ కార్యక్రమంలో , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్రెడ్డి, మాజీ ఎంపీపీ, కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మంద యాకయ్య గౌడ్,మండల కార్యదర్శి భూక్య మోహన్,మాజీ ఎంపిటిసి రమాబాయి మైబు సింగ్, భూక్య సుక్క నాయక్,ధన్సింగ్,శీను,శంకర్, కిషన్,పాల్గొన్నారు

# కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో టీచర్స్ డే



**హసన్ పర్తి , సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య)**కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుక్రవారం కిట్స్ వాకర్స్ ఉపాధ్యాయ గురువులను గౌరవంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమం కిట్స్ వాకర్స్ అధ్యక్షులు నాగమల్ల సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులు గా పావుశెట్టి శ్రీధర్ విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు గూడూరు లక్ష్మీనారాయణ, పావుశెట్టి వెంకటేశం, మూరాల శంకర్ రావు,గంగినేని రవికుమార్, మాటేటి రవీందర్, అజ్మీరా గణేష్, బొక్క కిషన్, ఆకుల సదానందం, చెన్నూరి సత్యనారాయణ, కె. రాజేశ్వరరెడ్డి, పంగిడిపల్లి శ్రీనివాస్ లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా 303 వాకర్స్ సంయుక్త కార్యదర్శి బొక్క కుమార్, ప్రధాన కార్యదర్శి గుండమీది విజయ్ మోహన్, మాజీ అధ్యక్షులు పుల్ల దుర్గారామ్, ముఖ్య సలహా దారులు బోడ యుగంధర్, చకిలం చంద్రశేఖర్, దూబల భాస్కర్, ఏ.మధుసూదన్ రెడ్డి, హెచ్ డి ఎఫ్ సిశివ, వేల్పుల తిరుపతి, వల్లాల శ్రీకాంత్, వేల్పుల సాయికుమార్, వీసం తిరుపతి రెడ్డి, అనిల్ రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు సభ్యులందరు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

## - చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే



**నడికుడా సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య** పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అన్నారు. నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన సింగిరెడ్డి ఇంద్ర,యార సంధ్యారాణి,ఎరుకల రాజు కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శుక్రవారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ కార్యకర్తలు ఎరుకల కృష్ణమూర్తి,ఎరుకల శ్రీనివాస్,పెండ్లి సాయి లను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత ద్వారానే అభివృద్ధి



**హసన్ పర్తి , సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య)** మాజీ రాష్ట్రపతి, తొలి ఉపరాష్ట్రపతి, భారత రత్న డాక్టర్. సర్వేపల్లి. రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా, విద్యావంతులుగా తీర్చిదిద్దే గురువు భగవంతునితో సమానమని, అక్షరాస్యత ద్వారానే అభివృద్ధి సాధ్యమని సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం సిద్ధించినపుడే, విజ్ఞానవంతమైన సమాజం ఆవిష్కరించబడినపుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ఈ దిశలో తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం. రాజేశ్వర్ రావు అన్నారు. టీచర్స్ డే ను పురస్కరించుకొని వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో సంద్రు. నాగేందర్ అధ్యక్షతన బాలాజీ గార్డెన్స్ లో జరిగిన గురు పూజోత్సవంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చిదర. రుద్రయ్య, చిదర. రఘు, సంధ్యారాణి, పద్మ, శ్రీలత, వాసవి విద్యా మందిర్ ను నడిపిన రాజేశ్వర్ రావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ఎన్. మాధవ శంకర్, జోన్ ఛైర్మన్ ఎన్. సుధీర్, జిల్లా జాయింట్ సెక్రెటరి ఎ. శంకర్, మాజీ అధ్యక్షులు వి. భీష్మనాధం, జి. కృష్ణమూర్తి, ఎం. శ్యామ్ సుందర్, సి హెచ్. కరంచంద్, ఏ. రమేశ్, సి హెచ్. చంద్రశేఖర్, పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ఉద్వాసన



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య):** గణపతి నవరాత్రి ఉత్సవాల ఉద్వాసన కార్యక్రమం ప్రముఖ శైవ క్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి సన్నిధిలో అణాధిక లక్ష్మీ గణపతిగా వేంచేసి ఉన్న స్వామివారికి తొమ్మిది రోజులు శైవాగమోక్త ప్రకారంగా స్వామికి వివిధ అలంకారాలు గావించారు. చివరి రోజు (శుక్రవారం) స్వామివారికి పూర్ణ దర్శనం సందర్భంగా ప్రత్యేకంగా అర్చకులు తాడికొండ వినయ్ శర్మ, శివకుమార్ శర్మ, శరత్ చంద్ర అధ్వర్యంలో విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉద్వాసన మంత్రాలు పఠించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి పి.కిషన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం



**నడి కూడ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య** నడికూడ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కౌకొండ, సర్వాపూర్ ధర్మారం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులతో సమావేశం నిర్వహించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి అని టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దిరిశెట్టి చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ బాబు మాదారం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు నల్లెల్ల లింగమూర్తి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టిన ఏ ఒక్క అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకుల కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను ప్రతి ఒక్కరు నీలదీయాలి అని అన్నారు. రైతన్నకి వెన్నెముక అయినటువంటి వ్యవసాయనికి సరిపడ యూరియా నీ అందుబాటు లో ఉంచకుండా రైతుల నీ ఇబ్బంది కి గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ,సమన్వయ కమిటీ సభ్యులు సుధాటి వెంకటేశ్వర్ రావు మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి బిఆర్ఎస్ మండల నాయకులు పాలకుర్తి సదానందం మండల యూత్ నాయకులు సురాబు శ్రీకాంత్ ,శివ దండు సుధాకర్ పిల్లల సుమంత్ ,కౌకొండ గ్రామ కమిటీ అధ్యక్షులు ముక్కెర రాజు సర్వాపూర్ గ్రామ ముఖ్యకార్యకర్తలు,ధర్మారం గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుపతి మాజీ ప్రజాప్రతినిధులు, కార్యదర్శిలు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు..

# శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ మందిర్ కమిటీ ఎన్నిక..

## - అధ్యక్షులుగా గుగులోత్ దస్రూ నాయక్..





## - ప్రధాన కార్యదర్శిగా బానోత్ వెంకన్న...

**కేసముద్రం, సెప్టెంబర్ 5:** కేసముద్రం మండల లంబాడీ సోదరుల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని లక్ష్మీసాయి గార్డెన్స్ లో శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ మందిర్, ఫంక్షన్ హల్ నిర్మాణ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా గుగులోతు దస్రూ నాయక్, ప్రధాన కార్యదర్శి గా బానోత్ వెంకన్న, ఉపాధ్యక్షులుగా బాధావత్ బాలు నాయక్, గుగులోత్ వీరు నాయక్, వాంకుడోత్ రవి నాయక్, గుగులోత్ హుసేన్ నాయక్,జాటోత్ రాము నాయక్, సహాయ కార్యదర్శులుగా వీరన్న, భద్రునాయక్, వెంకన్న, కోశాధికారి భానోత్ కీమ్యా, సహాయ కోశాధికారి దారావత్ కార్తీక్, సమాచార కార్యదర్శి దారావత్ రాజు, ప్రముఖ రైటర్ గా జాటోత్ శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.

# గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాథుడు

## - ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 05 (మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గణేష్ నవరాత్రి ఉత్స వాలు ఘనంగా పూర్త య్యాయి. నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహి ంచారు. నిమజ్జన కార్యక్రమానికి ముల్కనూర్, వంగర పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సీఐ పులి రమేష్, ఎస్సైలు రాజు, దివ్య పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ముల్కనూర్ ఎస్సీ కాలనీ లోని వినాయకుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు కోలాటంతో సందడి చేశారు. చిన్న పిల్లల నృత్యాలు అందరినీ అలరించాయి. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న మండల ఉపాధ్యాయులు



**శాయంపేట, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య :** సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ ప్రకటించిన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు శాయంపేట మండలం నుండి నలుగురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారని, అవార్డు పొందిన వారిలో జిహెచ్ఎం గ్రేడ్ 2 కేటగిరిలో నేరేడుపల్లి పాఠశాలలో పనిచేస్తున్న అల్లం మాధవి కి జెడ్పి హెచ్ఎస్ శాయంపేట గర్ల్స్ పాఠశాలలో ఎస్ ఏ ఇంగ్లీష్ బోధిస్తున్న శేఖర్ బాబు కు, జడ్.పి.హెచ్.ఎస్ శాయంపేట బాయ్స్ పాఠశాలలో ఎస్ఏ తెలుగు బోధిస్తున్న ఎస్ ఉదయశ్రీ కి మరియు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం ఎంపీపీ ఎస్ శాయంపేట లో పనిచేస్తున్న చల్ల అశోక్ లకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. ఎంపికైన వీరు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ వారి ఎంపికకు సహకరించిన హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి మండల విద్యాధికారి మరియు శాయంపేట మండలంలోని వివిధ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ మిత్రులకు సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు .మునుముందు ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు మరింత ఉత్సాహంతో పనిచేస్తూ శాయంపేట మండలానికి మరియు హనుమకొండ విద్యా శాఖకు మంచి పేరు తెస్తామని తెలిపారు.

## అత్యంత వైభవోపేతంగా గణనాధునికి వీడ్కోలు

### - మంగళహారతులతో గంగమ్మ చెంతకు గణపయ్య



**నెల్లికుదురు సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్(సూర్య)** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులు పూజలుఅందుకొనిఅత్యంత వైభవోపేతంగా మంగళహారతులతోగంగమ్మ చెంతకు గణపయ్యపైన మయ్యాడు.శుక్రవారం మండల కేంద్రంలో వర్తక వ్యాపార వాణిజ్యసంస్థల,ముత్యాలమ్మ యాత్, మున్నూరు కాపు కోలాట బృందం, ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని శోభాయాత్ర కన్నుల పండుగగా కొనసాగింది.మహిళామణులుబొజ్జగణపయ్యకుమంగళహారతులతోనీరాజనం పట్టి,వెళ్లిరాగణపయ్యమళ్ళీఏడాదికితిరిగిరావయ్యాఅంటూఆటపాటలతో,కోలాటాలతో సందడి చేస్తూ సాగనంపారు.భక్తులందరికీ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిర్రరమేష్ బాబు,వేముల బాబ్జి,బక్కిరెడ్డి,వేముల శ్రీనివాస్, రత్నపురపు యాకయ్య, వీరగాని మల్లేశం గౌడ్,వరిపల్లి వెంకటేష్,జైపాల్ రెడ్డి,వెన్నాకుల శ్రీనివాస్,రొయ్యల రాజు,బందారపు సుధాకర్,శ్రీధర్,అశోక్,ఆకుల కొమురయ్య,మధు, యాదగిరి పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కేసముద్రం, సెప్టెంబర్ 5:** కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యా యుల వృత్తి చాలా ఉన్నతమైందని, వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో పాటు, దేశ భవిష్యత్తు సైతం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అక్కెపెల్లి కుమార్

### - ఎమ్మెల్సీ, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కుమార్





**నెల్లికుదురు సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్(సూర్య)** తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన అక్కేపల్లి కుమార్ నెల్లికూదురు మండలంలోని సీతారాంపురం గ్రామఎంపీ యుపిఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు బోధించే విధానాన్ని నూతన నైపుణ్యాలను విద్యార్థులకు అనువదించే వినూత్న పద్ధతులకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగాఎంపికయ్యారు. శుక్రవారంజిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు ,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా జిల్లాఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకొన్నారని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బోధించడం నాబాధ్యతఅనివిద్యార్థులకు అర్థమయ్యే వరకు వినూత్న రీతులలోతాను ప్రయత్నిస్తానని భవిష్యత్తులో మరిన్నివిధాలుగావిద్యనుబోధించడానికి కృషి చేస్తూ ఉంటానని అన్నారు.ఎమ్మెల్సీ,కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 05):-** జనగామ జిల్లా అంబేద్కర్ నగర్‌లో టీం యువశక్తి వారియర్స్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న శ్రీ (మట్టి) గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా, అర్చకులు శ్రీ మయోజు ప్రవీణ్ ఆచార్యులు మరియు అర్చక బృందం సమక్షంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బి. రాజా మహేంద్ర నాయక్ , డీసీపీ, జనగామ పండరి చేతన్ నితిన్ , ఏసీపీ, జనగామ సుహాసిని , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (డీఆర్వో) విశేషంగా విచ్చేసి, కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.కార్యక్రమాన్ని టీం యువశక్తి వారియర్స్ సభ్యులు అన్నం సత్యపాల్ (సీసీ టు అడిషనల్ కలెక్టర్), కాదునూరి హరీశ్, ఇట్టబోయిన సందీప్, ఆకుల సందీప్, సిరికొండ మహేష్, వడ్డాలపు జగదీష్, పొన్నాల కృష్ణ, కావేరి సందీప్, కొత్తపల్లి పరమేష్, బండపల్లి శ్రవణ్, యెడ్ల క్రాంతి, కావటి అశోక్, పుట్ట నరేష్, కొత్తపల్లి వినయ్, దేగల శ్రీకాంత్, వడ్డాలపు దీపక్, వడ్డాలపు కార్తీక్, వడ్డాలపు లిఖిత్, జనగాం ప్రశాంత్, పెద్ది రాజు, వడ్డాలపు నితీష్, అజయ్, కాసుల విజయ్ దేశ్ సమన్వయించారు.అలాగే వార్డు పెద్దలు వడ్డాలపు రాజేందర్, చిగురు మాధవ్ కుమార్, అన్నం వాసు, వడ్డాలపు రాము, శ్యామ్, హరికృష్ణ, పిట్టల నరేందర్, పేర్ని స్వరూప రామాంజనేయులు, తిరువాయిపాడి అండాలు, తూముగంటి రాజేష్, వలబోజు సురేందర్ మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రధానమంత్రికి పాలాభిషేకం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 05 ) :-** జనగామ పట్టణంలో బస్ స్టాండ్ చవరస్తా లో బీజేపీ పట్టణ శాఖ బొమ్మ కంటి అనీల్ గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా రథ సారధి సౌడ రమేష్ విచ్చేసి పాలాభిషేకం చేసి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ మధ్య తరగతి పేద ప్రజలకు ఆర్థిక భారం పడకుండా జి ఎస్ టీ ని 18%నుండి 8% కి తగ్గించి పేదలగు అండగా ఉన్నందుకు పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ సీనియర్ నాయకులు పజ్జూరి లక్ష్మి నర్సయ్య, అంకుగారి శశిధర్ రెడ్డి బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శిలు తోకల ఉమారాణి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ్ ఎల్లయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి చౌదరి పల్లి సతీష్, పెద్దోజు జగదీష్, కేశపురం , తోకల హరీష్, బింగి రమేష్ దూసరి శివకృష్ణ గోధుమల అశోక్ రాఫతర్ సింగ్. రవి రాజా మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహనా సదస్సు



**కేసముద్రం,సెప్టెంబర్ 5:** కేసముద్రం మండలం, తాళ్లపూస పల్లి గ్రామంలో జైపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అగ్రికల్చర్ ఫార్మార్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..వ్యవసాయం చేసిన పంజాబ్, హర్యాన రాష్ట్రాలలో తక్కువగా వేయాల్సిన ఎరువుల కంటే ఎక్కువగా ఎరువులు వేయడం వల్ల వరి, గోధుమలు పండించి ఆ రాష్ట్రాలలో ఆ పంటలు తినాలి అంటే క్యాన్సర్ వస్తుందని అధికారికంగా శాస్త్రవేత్తలు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా రైతులకు చట్టాలు తీసుకువచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న సన్నకారు రైతులకు వ్యవసాయానికి ఉపయోగపడే చిన్న చిన్న మిషన్ సబ్సిడీ రూపంలో రైతులకు అందజేయాలని, కెమికల్ ఎరువులు ఎక్కడ ఎక్కువగా వాడుతున్నారో భూములన్ని సారవంతం లేకుండా పోయాయని, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని పంట పండించే రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తే రైతు పండించడానికి ముందుకు వస్తాడని అన్నారు. గతంలోదేశానికి రైతు వెన్నెముకని, అన్నదాత అని అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్ జై కిసాన్ నినాదంతో ముందుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. 2004 నుండి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఉచిత కరెంటు రుణమాఫీ అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అదే దారిలో నడుస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అంధకారంలో ఉన్న రైతులను అప్పుల ఊబి నుండి బయటికి తేవాలనే ఉద్దేశ్యంతో అధికారంలోకి రాగానే రుణమాఫీ చేసినట్లు తెలిపారు.ఒక సంవత్సరం తొమ్మిది నెలల కాలంలోనే అనేక రైతు సమస్యలు అప్పుల మాఫీ చేసి పెట్టుబడికి 9000 కోట్లు విడుదల చేసి వడ్ల కొనుగోలుకు ప్రతి రైతుకు 500 రూపాయల బోనస్ అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయం రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు రాం రెడ్డి గోపాల్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు రావుల మురళి,భవాని రెడ్డి, భూమి సునీల్ భాస్కర్ రెడ్డి కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీనియర్ ఉపాధ్యక్షులు, నంద్యాల నరసింహారెడ్డి ఎఫ్ పి ఓ ఫెడరేషన్ అడ్వైజర్, కుడుముల వెంకట్ రెడ్డి ప్రకృతి సేద్య నిపుణులు, కత్తుల నాగరాజు శాస్త్రవేత్త, వివిధ రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# లంబాడా రిజర్వేషన్ పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

## - గిరిజన ఉపాధ్యాయ సంఘం, కుల సంఘాల నిరసన.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, సెప్టెంబర్ 5.** ఇటీవల కాలంలో లంబాడి రిజర్వేషన్ పై అసత్య ఆరోహణలు చేస్తున్న వారికి నిరసనగా తెలంగాణలోనే లంబాడీలు అత్యధికంగా నివసిస్తున్న మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి గిరిజన ఉపాధ్యాయ సంఘాలు,కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలుపడం జరిగింది. రెండు తెగల మధ్య గొడవలు సృష్టించడం మంచి పద్ధతి కాదు కలిసిమెలిసి అన్నదమ్ములాగా ఉన్న తరుణంలో ఇలాంటి వాతావరణాన్ని సృష్టించడం సరైనది కాదని రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని కలిగే విధంగా చేసే ప్రయత్నం మానుకోవాలని లంబాడీలు 1976లో రాజ్యాంగబధంగా ఆర్టికల్ 342 ద్వారా పొద్దపరచి రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పరిస్థితిని చక్కబెట్టే ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి కోరుచున్నాము ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు భద్రు నాయక్, రూప్ల నాయక్, రవీందర్ నాయక్, చంద్రమోహన్, వీరన్న , లింగ ,రవీందర్, మూడు బాలాజీ, రవి ,మురళి, రాంజీ, కౌసల్య, లక్ష్మి, కుల సంఘాల నాయకులు భూక్య రవి నాయక్ గారు పాల్గొన్నారు.





# జై శ్రీరామ్ గణేష్ మండపంలో అన్నదానం..

## - ముఖ్య అతిథులుగా పాల్గొన్న మామునూరు, హన్మకొండ ఏసీపీలు



**కేసముద్రం, సెప్టెంబర్ 5:** కేసముద్రం మండలం మహమూద్ పట్నంలో జై శ్రీరామ్ గణేష్ మండపం లో విశ్రాంత తహసీల్దార్ కాసుల రత్నవీరాచారి, కాసుల అశోక్ సౌజన్యం తో నిర్వహించిన అన్నదాన కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా కోరుకొండపల్లి వాస్తవ్యులు వరంగల్ మామూనూరు ఏసీపీ ఎన్. వెంకటేశ్వర్లు, హన్మకొండ ఇంటలిజెన్స్ ఏసీపీ మూల జితేందర్ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ బి. చొక్కారావు లు పాల్గోని అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత తహసీల్దార్ కాసుల రత్న వీరాచారి, మాజీ సర్పంచ్ ఏషబోయిన కేతమ్మ, ఎల్లయ్యల ఆహ్వానం మేరకు వారు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గోని గణేష్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కిసార భాస్కర్ రెడ్డి, కాసోజు యాకంతా చారి, బోయిన వెంకన్న, ఎశబోయిన మురళి, పోలు వెంకన్న, బద్దుల తిరుపతి, గుడెల్లి ముత్తయ్య, కంభోజ యాకయ్య, మల్యాల రాములు, పెరుమాండ్ల అనంత రావు, ముంజాల యాకసాయిలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకున్న సునీతా రాణి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 05 (మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ఎంఈఓ సునీతా రాణి ఉత్తమ ఎంఈఓ అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శాసనమండలి చైర్మన్ బండ ప్రకాష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా ఎంఈఓ సునీతా రాణి ఈ అవార్డును స్వీకరించారు. ఎంఈఓ తో పాటు ఎం ఆర్ సి రఘు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు అన్వర్ పాషా కు సైతం ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లాస్థాయిలో అవార్డులను అందుకున్నారు. అవార్డులు అందుకొన్న సందర్భంగా ఉపాధ్యాయులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రమాదవశాత్తు వాగులో పడి రైతు మృతి

## -కేసు నమోదు,ఎస్ఐ తిరుపతి



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 5** గంగారం మండలం పందెం గ్రామానికి చెందిన బచ్చల రవి (38) ఈ నెల మూడో తారీఖున గంగారం మండలం పందెం పరిసర ప్రాంతాలలో తమ వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి రాకపోవడంతో పోలీసులకు పిర్యాదు చేశారు. శుక్రవారం బయ్యారం మండలం మిర్యాల పెంట గ్రామానికి చెందిన సుందర్ ఉమ్మలేరు వాగులో శవం కనిపించడంతో బయ్యారం పోలీసులకు సమాచారం అందించాడు.సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహన్ని పరిశీలించగా పందెం గ్రామానికి చెందిన బచ్చలి రవి గా గుర్తించారు.ఇతడు ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.మృతుడి బార్య అన్నపూర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి

# శ్రీదివ్య ఫెర్టిలైజర్ షాపు లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేయాలి

**- యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్**

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 5.** బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో శ్రీ దివ్య ఫెర్టిలైజర్ షాప్ యజమాని అక్రమంగా యూరియాను నిల్వచేసి దొడ్డి దారిన అధిక ధరలకు విక్రయించడానికి పూనుకున్న షాప్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని. ఫెర్టిలైజర్ షాపుని లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అధికారులను డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి.అధికారులకు ముందు చూపులేకపోవడం వలన యూరియా కొరత ఏర్పడిందని కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగం పట్ల అనుసరిస్తున్న విధానాల ఫలితమే రైతాంగం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. అందులో భాగంగానే యూరియా కొరత అని అన్నారు.గత నెల రోజుల నుండి రైతాంగానికి యూరియా దొరకడం లేదు వేసిన మొక్కజొన్న పత్తి.వరి.పంటలు యూరియా వేకపోవడం వలన పంటలు దెబ్బతిని పోతున్నాయని రైతాంగం ఆవేదన చెందుతూ వారాల తరబడి అనేక అవస్థలు పడుతూ పొద్దస్తమానం యూరియా కోసం సొసైటీల ముందు క్యూలో నిలబడ్డ దొరకడం లేదని రైతులు అనేక రకాల నిరసనలు తెలిపినప్పటికీ ప్రభుత్వం. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు. రైతాంగానికి యూరియా అందించడంలో విఫలం చెందారని వారన్నారు వచ్చిన యూరియా కట్టలను అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేనందున వ్యాపారస్తులు దొడ్డిదారిన అధిక రేట్లకు అమ్ముతున్నారని వారన్నారు. దొడ్డిదారిన అధిక రేట్లకు అమ్ముతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు యూరియా కొరతను నివారించి రైతాంగానికి సరిపడా యూరియాను వెంటనే అందజేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్ చేస్తుంది లేని యెడల రైతాంగ ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నాం. సకాలంలో యూరియా అందాక వేసిన పంటలు దెబ్బతిని దిగుబడి రాకపోతే దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాం.



# అశేష భక్తజనంతో పూజలు అందుకున్న గణనాథుడు


**- ఊరూరా వాడవాడలా గణపతి ఊరేగింపు సందడి,**

**- భక్తిశ్రద్ధలతో కొలుచుకున్న ప్రజలు,**

**- ఊరేగింపు నడుమ గణనాథుని నిమజ్జనం,**



**పెద్దవంగర సెప్టెంబర్ 5 (సూర్య న్యూస్)** లోకనాయకుడైన గణనాథుడు అశేషమైన భక్తజనంతో నవరాత్రులు పూజలు అందుకొని ఊరేగింపుల నడుమ భక్తులు నీళ్లలో నిమజ్జనం చేశారు. వినాయక చవితి అనగానే ముఖ్యంగా పిల్లలలో ఏదో ఒక రకమైన ఆనందం వెల్లువిరుస్తుంది, నవరాత్రులను భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో ఆ యొక్క గణనాధుని కొలుచుకుంటూ ప్రతిరోజు పూజలు నిర్వహిస్తూ ఆ వినాయకుడికి నైవేద్యాలు సమర్పిస్తూ ఎంతో పవిత్రతో ఆ లంబోదరుడుని పూజించారు. శుక్రవారంతో గణపతికి నవరాత్రులు నిండటంతో ఊరురా వాడవాడలా చిన్న పెద్ద అనే తేడా లేకుండా డప్పు చప్పుల నడుమ, కోలాటాల నడుమ కోలాహాలంతో ఊరు చివరలో ఉన్న చెరువులలో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ వినాయక నవరాత్రులు పురస్కరించుకొని భక్తులు మంచి చదువు, ఆర్థికాభివృద్ధి, పాడిపంటలు, పశు సంపద, ఆయురారోగ్యాలు కలుగజేయాలని గణపతి మహదేవుడిని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటామని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు...

**- ఉప్పరపల్లిలో మహా అన్నదానం**




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5: మేజర్ న్యూస్ సూర్య** మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి వేడుకలను అత్యంత వైభోపేతంగా జరుపుకున్నారు. శుక్రవారం రోజు గ్రామాలలోని మసీదులలో ఇమామ్ సాబ్ లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. శాంతి, కరుణ, ఐక్యతల సందేశాన్ని అందించారు. ఉప్పరపల్లి గ్రామంలో మజీదే మదీనా మసీదు వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజిదే మదీనా మసీదు సదర్ సాబ్ జలీల్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ రహీం, భాషుమియా, హాఫీజ్, రాజ్ మహమ్మద్, ఫైజుల్ రెహమాన్, మొయినొద్దీన్, అక్బర్, మౌలానా, అప్పు, యాకూబ్, మీరా సాహెబ్, నజీర్, శంషుద్దీన్, అహమద్, అక్రమ్, రంజాన్, బందెల్లి, అందె వెంకట రాములు, పాల్గొన్నారు.




## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలే స్ఫూర్తి

**- ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు**




**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 5.** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బయ్యారం జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు తోటి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచరించి చూపిన ఆదర్శాల నుంచి స్ఫూర్తిని పొందుతూ ఎందరో మహానుభావులు ఉపాధ్యాయ వృత్తికి పునరంకితమవుతున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా టీచర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నరేంద్ర రాజు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ జరుపుకునే పండుగ రోజు అని,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచరించి చూపిన ఆదర్శాల నుంచి స్ఫూర్తిని పొందుతూ ఎందరో మహానుభావులు ఉపాధ్యాయ వృత్తికి పునరంకితమవుతున్నారన్నారు.పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలుపుతున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒకే సంతోష్ అధ్యాపకులు కుమారస్వామి, గిరి, సరిత, స్నేహ, సదాశివుడు, భాస్కర్, రాజేష్, బాబు లాల్, మనోజ్ కుమార్, సుస్మిత, రాములు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహా అన్నప్రసాద వితరణ





**నెల్లికుదురు సూర్య సెప్టెంబర్ 5** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని నైనాల గ్రామంలో సూపర్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులందరికీ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్నినిర్వహించారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ...విఘ్నాలు తొలగించే విఘ్ననాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు.ఈ మహాఅన్నదాన కార్యక్రమానికి దాతలు ఓర్సు సమ్మయ్య, డాక్టర్ జోత్స్న ప్రియా సాయికుమార్,చిర్ర విజయనిర్మల శ్రీనివాస్, ఆకులస్వప్న వెంకన్న,ఆకుల యాకలక్ష్మి యాకన్న,నాళ్ల మంజుల శ్రీనివాస్,పెరుమాండ్ల స్వప్న వీరభద్రం,విగ్నేశ్వర టెంట్ హౌస్ మాదారపు మమత మధు దంపతులు సహకరించినట్లు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలుకమిటీ తరఫున తెలిపారు. ఈ కార్యక్రమంలో దండంపెల్లి వెంకట సాయిలు, ఆకుల గణేష్, దండంపెల్లి శ్యామ్,ఆకులనరేష్, పెరుమాండ్ల సందీప్, ఆకులయాకయ్య తోట వెంకన్న, తదితరులు ఉన్నారు. బతుకమ్మ బజార్ ఘనంగా పూజలు.. నైనాలలో గత బతుకమ్మ బజార్(మున్నూరుకాపు వీది)లో ఏర్పాటుచేసిన మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రదాత తోట నవీన్ రవళి దంపతులు,తోట రిహాన్స్, ఉత్సవ కమిటీ సభ్యులు యాసం రమేష్ ఓరుడోలు యాకయ్య అక్కెర మహేష్ యాసం వెంకటేశ్వర్లు వెంకన్న తోట సునీల్ ఎండి రహీం పాషా పాల్గొన్నారు.

# లంబాడీల జోలికి వస్తే ఖబర్దార్



**జనగామ టౌన్ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య** జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాల నిర్వహణకు ప్లాన్ రాజ్యాంగ హక్కులను అవహేళన చేస్తున్న మాజీ ఎంపీ సోయం బాబురావు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలిభవిష్యత్తులో రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తాం లంబాడీల పట్ల వారి వైఖరి పై నిర్ణయం తీసుకుంటాం లంబాడీ నాయకుల హెచ్చరిక జనగామ భవిష్యత్తులో రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి లంబాడీల పట్ల వారి వైఖరి తేటతెల్లం చేసే విధంగా లంబాడీ తెగను కించపర్చుతూ ఆత్మాభిమానాన్ని ఆత్మ గౌరవాన్ని అవహేళన చేస్తూ లంబాడి తెగని ఎస్టీ జాబితాలో నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి రాజ్యాంగ హక్కులను భారత పార్లమెంటును అవమానిస్తున్న రాజ్యాంగం పై ప్రమాణస్వీకారం చేసి రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే పద్ధతులలో వ్యవహరిస్తున్న మాజీ ఎంపీ సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లాంటి వ్యక్తులను రాజకీయ పార్టీలకు దగ్గరికి రానియవద్దని, విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై కఠినంగా వ్యవహరించే విధంగా కార్యాచరణ చేపడతామని టిపిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, మూడ్ లక్ష్మణ్ నాయక్ అజ్మీరా స్వామి నాయక్, వాంకుడోతు అనిత లు అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం విజయ ఫంక్షన్ హాల్ లో భూక్యా వాసు నాయక్, లకావత్ నరేష్ నాయక్ ముఖ్య చందు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీలు వలసవాదులు కాదు మూలవాసులని లంబాడీల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ ప్రాంతంలో నాడు మొఘల్ చక్రవర్తులు పరిపాలించిన కాలంలో మహమ్మద్ కులీ కుతుబ్ షా పరిపాలిస్తున్న కాలంలో 15వ శతాబ్దంలో గోల్కొండ కోటలో లంబాడీల చిహ్నంగా వారి అవసరాల కోసం రాకపోకలకు బంజారా దర్వాజా ఏర్పాటు చేశారని అదేవిధంగా 1724వ సంవత్సరంలో దక్కన్ ప్రాంతంలో ఏర్పాటు అయినటువంటి నిజాం సంస్థానంలో లంబాడీలు నివసించినట్లు జనగణన ఆధారాలు ఉన్నాయని అదేవిధంగా బ్రిటిష్ వారు వారి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించడం కోసం లంబాడి బిడ్డలను బంజారా బిడ్డలను క్రిమినల్ ట్రైబ్స్ గా పరిగణించి ఎక్కడ అవకాశం లేకుండా జైల్లో నిర్బంధించే విధంగా 1871లో చట్టం తెచ్చారని, అదేవిధంగా 1931,1941 సంవత్సరాలలో గణనలో నాలుగు లక్షల పై చిలుకు జనాభా ఆనాడు నివసించారని, తర్వాత 1981లో జరిగిన జన గణ మనలో లంబాడీల సంఖ్య గణనీయంగా పెరిగిందని భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జనగామ ప్రాంతంలో ధర్మపురంలో టాను నాయక్ 1950 సంవత్సరంలో అత్యంత కిరాతకంగా నిజాం ఖాసిం రజ్వి సైన్యాలు హతమార్చిన చరిత్ర ఉన్నదని, నాడు 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పటికిని నిజాం సంస్థానం 1948 సంవత్సరంలో ఇండియన్ సైన్యాలకు లొంగిపోయిందని ఆ సందర్భంలో బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించారని అన్నారు అప్పటికే మద్రాసు రాష్ట్రం నుండి విడిపోయి ఆంధ్ర ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఆ సందర్భంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని, 1951లో ఆంధ్ర రాష్ట్రానికి హైదరాబాదు రాష్ట్రానికి ప్రత్యేక ఎన్నికలు జరిగాయని తదనంతరం 1956 సంవత్సరంలో ఒకే భాష మాట్లాడే రాష్ట్రాలుగా ఆంధ్ర హైదరాబాద్ రాష్ట్రాలను కలిపి ఆంధ్రప్రదేశ్ గా ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కానీ కోస్తాంధ్ర రాయలసీమ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి సుగాలి బంజారా లంబాడీలు 1950 నుండి రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నారని అట్టి సందర్భంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్న లంబాడీలకు రిజర్వేషన్ కల్పించాలని నాటినుండి పోరాటం చేసిన ఫలితంగా 1976 సంవత్సరంలో ఆనాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ,కమిషన్ నియమించి ఆదిమ లక్షణాలు ఉన్నట్లుగా ప్రత్యేక వేషధారణ సంస్కృతి సాంప్రదాయాలు భాష నివాస ప్రాంతాలు ఉన్నందున ఏరియా రిస్ట్రిక్షన్ రిమూవల్ యాక్ట్ పేరుతో జివో 108/1976 ద్వారా తెలంగాణ ప్రాంతంలో లంబాడీలకు రిజర్వేషన్లు కల్పించారని అన్నారు తెలంగాణ ప్రాంతంలో లంబాడీలు 1950 నుండి 1976 వరకు సుమారు 26 సంవత్సరాలు రిజర్వేషన్ ఫలాలు అందక తీవ్రంగా నష్టపోయారని అన్నారు కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2016 నుండి సోయం బాబురావు తెల్లం వెంకట్రావు, మరికొంతమంది కోయ గోండు సోదరులు తప్పుడు ప్రచారాలను చేస్తూ లంబాడీలు వలస వచ్చారని వలసవాదులను లంబాడి జాతిని తెగను అవమానపరుస్తున్నారని విమర్శించారు. ఇటువంటి రాజకీయ బ్రోకర్లను వారి పబ్బం గడుపుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నా వాళ్లను రాజకీయ పార్టీలు దగ్గరికి రానీయవద్దని అటువంటి వారికి అవకాశం కల్పిస్తే లంబాడి సమాజం ఊరుకోదని,రాజకీయ పార్టీలను నామరూపాలు లేకుండా చేస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా ప్రభుత్వాలు నీరుగారుస్తున్న అటవీ హక్కుల చట్టం పిసా చట్టం,1/70 చట్టం, జివో నెంబర్ 03 కోసం సోయం బాబురావు తెల్లం వెంకట్రావు పోరాటాలు చేయాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జై సింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్ భూక్య వసంత నాయక్ వెంకన్న నాయక్ వీరన్న నాయక్ అదే విధంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ బన్సీ నాయక్ మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్ మరియు ఎంపీటీసీలు బానోతు బిక్షపతి నాయక్ , కొర్ర కాలురామ్ నాయక్ తేజావత్ వినోద్ నాయక్ గుగులోతు లచ్చి రామ్ నాయక్ బానోతు జయరాం నాయక్ బానోతు వెంకట్ నాయక్ కొర్ర రాజేందర్ నాయక్, ధరావత్ శంకర్ నాయక్ ధరావత్ రాజు నాయక్ బానోత్ హరిలాల్ లకావత్ లాల్మా నాయక్ డాక్టర్ బాలాజీ నాయక్ బానోతు ధర్మభిక్షం, బానోతు రామకోటి నాయక్ కొర్ర ఆనంద్ నాయక్ బానోత్ జయరాం నాయక్ ధరావత రమేష్ నాయక్ ధరావత్ కొమురెల్లి నాయక్ భూక్య బాలు నాయక్ కొర్ర రంగయ్య నాయక్ భానోత్ బన్సీ నాయక్ ధరావత్ మహేందర్ నాయక్ బానోతు దేవి గూగులోత్ చందర్ నాయక్, గూగులోత్ కనక రాజు, జాటోత్ లచ్చిరాం, గోర్ సింగ్ బద్రు బానోత్ జితేందర్ నాయక్ నాయక్ కిషన్ నాయక్ ధీరావత్ గణేష్ నాయక్ శ్రీనివాస్ మహేష్ భాస్కర్ ప్రదీప్ శివరాం వెంకటేశ్వర్లు దస్రు తిరుపతి చంద్రశేఖర్ ఉదయ్ మురళి బాలు బిక్షపతి బిక్కు బలరాం రాజు శివ లాల్ మోహన్ రాజ్కుమార్ రాజేందర్ నాయక్ లాల్సింగ్ నాయక్ సీతారాం 12 మండలాల నుంచి వ్యక్తులు 200 మంది హాజరయ్యారు.



## శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం మహా అన్నప్రసాదం

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 05):-** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. శుక్రవారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నప్రసాదం దాత.ఎనగందుల శ్రీనివాస్ శ్రీలత (దుబాయ్) వారి దంపతులు, గట్టు రమేష్ శ్రీలత వారి దంపతులు, కొత్త లక్ష్మి బుచ్చిరెడ్డి వారి దంపతులు, ఎర్రమళ్ళ వేణు వారి దంపతులు, ఆకుల సారిక హారిక శ్రీలేఖ సకుటుంబం సభ్యులు, చిదిరాల బాబురావు కళావతి దంపతులు, రంగు ఎల్లమ్మ వారి కుమారులు, నీలం మధుసూదన్ పద్మ వారి కుమారులు,కాసోజు లక్ష్మణ్ అరుణ వారి దంపతులు, ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ. కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, గట్టు దామోదర్,గట్టు రమేష్, శివ కుమార్. లింగమూర్తి , సత్తయ్య, శివాజీ , బాలాజీ, సంతోష్, రామకృష్ణ, పాల్గొన్నారు,



## ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు





**నర్సింహులపేట,సెప్టెంబర్5 సూర్య మేజర్ న్యూస్.** నర్సింహులపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన ఉత్సవాలను స్థానికులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.మహిళల కోలాటం,యువతీయువకుల నృత్యాల నడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు. భక్తులు రంగులు చల్లుకుంటూ కులమతాలకు అతీతంగా నృత్యాలు చేస్తూ లంబోధరుడి ఊరేగింపులో ముందుకు సాగారు. భక్తి పారవశ్యంతో జైభోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు.మళ్లీ రావయ్య గణేశా.. అంటూ విగ్రహాలను చెరువులకు తరలించారు.డప్పు చప్పుల్లతో కోలాహలంగా నిమజ్జన కార్యక్రమం కొనసాగింది.పలు విగ్రహాల వద్ద లడ్డూలు వేలం పాట నిర్వహించారు.ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా స్థానిక ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గణనాథుని లడ్డూకు అపూర్వ రికార్డు ధర

### - రూ.14 వేలకు దక్కించుకున్న నాగేశ్వర్



**నర్సింహులపేట, సెప్టెంబర్ 5సూర్య మేజర్ న్యూస్.** మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద నవరాత్రులు పూజలందుకున్న గణనాథుని లడ్డూకు అపూర్వ రికార్డు ధర లభించింది. గణపతి లడ్డూ ప్రసాదం ఆరోగ్యం, సంపద, శ్రేయస్సు తెచ్చిపెడుతుందని భక్తులు విశ్వసిస్తారు. అయితే గురువారం రాత్రి చౌరస్తా వద్ద శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో పోటాపోటీగా జరిగిన ఈ లడ్డు వేలంలో మండలంలోని నరసింహపురం బంజర గ్రామానికి చెందిన మండల పాత్రికేయుడు మేకరబోయిన నాగేశ్వర్ ముదిరాజ్ రూ.14,100కు లడ్డూను దక్కించుకున్నారు. గణేష్ మండలి సభ్యులు ఆయనకు లడ్డూను అందజేశారు. అనంతరం శుక్రవారం రాత్రి గ్రామంలో బ్యాండ్ మేళాలతో ఊరేగించారు. గ్రామోత్సవంలో భక్తులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం అధ్యక్షుడు కల్లెడ మధు, శివాలయం ప్రధాన అర్చకులు దేవేంద్ర శర్మ, నిర్వాహకులు కొండబత్తిని జగదీశ్వర్, కమిటీ సభ్యులు మొగులగాని యాదగిరి, ఏరనాగి రమేష్, కల్లెడ రమేష్, కొండ బత్తిని రమేష్, బాల్యం శ్రీను, వేముల విజయ్, దస్రు నాయక్, చౌడవరపు విక్రం, కిరణ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 06 సెప్టెంబర్ 2025

# ఘనంగా వినాయకుని నిమజ్జనం







**జనగామ టౌన్ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య** గణపతి నవరాత్రి ఉత్సవాలను జనగామ పట్టణ కేంద్రంలో 9 రోజులు ఎంతో వైభవం జరుపుకున్నారు. శుక్రవారం గంగమ్మ చెంతకు చేరేందుకు సిద్ధమై అంగరంగ వైభవంగా భక్తులు పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాలను చేపట్టి ప్రజల ఇలవేల్పుగా ఆయన గణపయ్యను పోలీస్ బంధో బస్తు మధ్య భక్తులు సాగనంపి నిమజ్జనం చేశారు. అందుకు ప్రభుత్వ పరంగా రెవిన్యూ, మున్సిపాలిటీ ,పోలీస్ ,కరెంటు శాఖ అధికారులు సిబ్బంది గణపతి నిమజ్జనం చేసేందుకు నెల్లుట్ల చెరువుల వద్ద భారీ బందోబస్తుతో పటిష్టమైన చర్యలను చేపట్టే విధంగా నిమజ్జన ఏర్పాట్లు చేశారు .అదేవిధంగా రెవెన్యూ ,మున్సిపాలిటీ సిబ్బంది భక్తులు తీసుకొచ్చే వినాయక విగ్రహాలను తమ పరిధిలోకి తీసుకొని నిమజ్జనం చేశారు .జనగామ పోలీస్ శాఖ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా కట్టుదిట్టమైన చర్యలను చేపట్టి సమయాను గుణంగా ఒకేసారి అన్ని విగ్రహాలు చేరకుండా క్రమ పద్ధతిలో ఎలాంటి గొడవలు లేకుండా ఊరేగింపు జరిగేటట్లు చర్యలు చేపట్టారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో ఏర్పాటుచేసిన విగ్రహాల వద్ద మొదటి నుంచి బందోబస్తుతో పట్టిష్టమైన చర్యలు చేపడుతూ ఆ విగ్రహాలను ముందుగానే సాగనంపారు .

## మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ముస్లిం దంపతులు

**- గణేష్ లడ్డు రూ. 45,116 దక్కించుకున్న వైనం**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):** వినాయక నవరాత్రి సందర్భంగా మత సామరస్యానికి ప్రతీకగా మరిపెడ పట్టణా నికి చెందిన ముస్లిం దంపతులు నిలిచారు. గణేష్ లడ్డు,హుండీ వేలంపాటల్లో అరుదైన ఘట్టం చోటుచేసుకుంది.మరిపెడ పట్టణంలోని సీతారామాంజనేయ ఆలయంలో మట్టి వినాయకుని ప్రతిష్టించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం గణపతి మండపంలో వేలం పాట నిర్వహించారు. లడ్డు, వేలం పాటలో స్థానికులంతా పోటీ పడగా,పట్టణానికి చెందిన స్టార్ ఏజెన్సీ ఏడిఎంఎస్ ఈ బైక్స్ షోరూం యజమాని షేక్ రహీముద్దీన్- రషీదాబేగం దంపతులు 45,116కు గణేష్ లడ్డూను, ?15,516కు హుండీని దక్కించుకున్నారు. రామాలయం పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి గణేష్ లడ్డూ - హుండీని దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన హిందూ సోదరులు ఒక ముస్లిం కుటుంబం గణేష్ లడ్డూను, హుండీని గెలుచుకున్నందుకు తమందరికీ గర్వంగా ఉందన్నారు. ఇది నిజమైన మతసామరస్యానికి నిదర్శనం అని ప్రశంసించారు. రహీముద్దీన్, రషీదాబేగం దంపతులు మాట్లాడుతూ అన్ని మతాలు సమానమే. మనమందరం గంగా - జమున - తహజీబ్ సంప్రదాయానికి వారసులం. ఇలాంటి కార్యక్రమాల వల్ల పరస్పర మమకారం ఇంకా పెరుగుతుంది” అని తెలిపారు. పట్టణంలో ఈ అరుదైన ఘట్టం చర్చనీయాంశంగా మారగా, పలువురు స్థానికులు ఈ సంఘటన మతసహనం, నిలువెత్తు నిదర్శనం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, రూప్ల, గణేష్ కమిటీ, భక్తులు పాల్గొన్నారు.

## గణనాథుని లడ్డూకు అపూర్వ రికార్డు ధర

**- రూ.23 వేలకు దక్కించుకున్న నాగమళ్ళ సోమేశ్వర్**



**పాలకుర్తి సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద గజానన్న ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నవరాత్రులు పూజలందుకున్న గణనాథుని లడ్డూకు అపూర్వ రికార్డు ధర లభించింది. గణపతి లడ్డూ ప్రసాదం ఆరోగ్యం, సంపద, శ్రేయస్సు తెచ్చిపెడుతుందని భక్తులు విశ్వసిస్తారు. గజానన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పోటాపోటీగా జరిగిన ఈ లడ్డు వేలంలో మండల కేంద్రానికి చెందిన నాగమళ్ళ సోమేశ్వర్ 23 వేల రూపాయల గాను లడ్డూను దక్కించుకున్నారు. గజానన ఉత్సవ సమితి సభ్యులు ఆయనకు లడ్డూను అందజేశారు. అనంతరం శుక్రవారం రాత్రి గ్రామంలో బ్యాండ్ మేళాలతో ఊరేగించారు. గ్రామోత్సవంలో భక్తులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజానన ఉత్సవ సమితి అధ్యక్షుడు చారగుండ్ల ప్రసాద్,ప్రధాన కార్యదర్శి ఎనగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సోమయ్య, కోశాధికారి చిలుకమారి సోమేశ్వర్, తమ్మి రాం బాబు, భాను, ప్రదీప్ కుమార్, సోమేశ్వర్, రాము, సత్తిబాబు, అల్లాడి వెంకన్న, కృపాకర్, రత్నాకర్, తమ్మి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమార్చనలు

**- ప్రత్యేక పూజలతో భక్తి పారవశ్యంలో భక్తులు..**



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 05):-** జనగామ జిల్లా కేంద్రంలోని గిర్నిగడ్డ కాలనీలో ప్రగతి యూత్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. 29 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమార్చనలు ఘనంగా జరిపారు. పెద్ద సంఖ్యలో మహిళలు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని గణపతిని ఆరాధించారు. భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న వితరణ కార్యక్రమంచేశారు, కాలని వాసులు పెద్దలు,యువకులు, పిల్లలు అందరూ ఉత్సాహంగా పాల్గొని మండపాన్ని సందర్శించారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న పూజారి శేఖర్ వినాయకుని ఆరాధనతో విఘ్నాలు తొలగిపోతాయని, కుటుంబ సుఖశాంతులు కలుగుతాయని భక్తులకు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మహిళల కుంకుమ పూజ



**దేవరుప్పుల సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి రజిత ఉప్పల్ పద్మావతి కాలనీ సంజయ్ రెడ్డి ఆర్కేడ్ అపార్ట్మెంట్ వాసులు సంగీత లావణ్య లాస్య జ్యోతి శృతి శిల్పా సింధు శ్రావణి సాహిని సంజయ్ రెడ్డి ఆర్కేడ్ కాలని వాసులు ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం మహిళలు కుంకుమ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, గణనాథుని ఆశీస్సులు పొందారు. గణనాథుడి నిర్వాహకులు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరంగా ఈ వినాయక విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నామని, ప్రతి సంవత్సరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు



**పాలకుర్తి సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన ఉత్సవాలను స్థానికులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళల కోలాటం,యువతీయువకుల నృత్యాల నడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు. భక్తులు రంగులు చల్లుకుంటూ కులమతాలకు అతీతంగా నృత్యాలు చేస్తూ లంబోధరుడి ఊరేగింపులో ముందుకు సాగారు. భక్తి పారవశ్యంతో జైభోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు. మళ్లీ రావయ్య గణేశా.. అంటూ విగ్రహాలను చెరువులకు తరలించారు. డప్పు చప్పుల్లతో కోలాహలంగా నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. పలు విగ్రహాల వద్ద లడ్డూలు వేలం పాట నిర్వహించారు. అదేవిదంగా పలు వినాయక మండపాల వద్ద లక్కీ డ్రా తీశారు. ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా స్థానిక సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గంగమ్మ చెంతకు చేరిన గణనాథులు

- భక్తిశ్రద్ధలతో కొలుచుకున్న ప్రజలు
- వైభవోపేతంగా ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు
- ఊరూరా వాడ వాడలా గణపతి ఊరేగింపులు
- సందడిగా మంగళ హారతులతో గంగమ్మ చెంతకు గణపయ్య
- ఆనందోత్సవాలతో లడ్డూల వేలం పాటలు
- అశేష భక్తజనంతో పూజలందుకున్న గణనాధులకు ఘనమైన వీడ్కోలు

**ఆత్మకూరు సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య):** శుక్రవారం ఆత్మకూరులోని ఆత్మకూరు మండలంలోనూ అన్ని గ్రామాలలోనూ వివిధ సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపాల వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. లడ్డూల వేలం పాటలు అందరిని ఆకర్షించాయి .నవరాత్రులు ప్రత్యేక పూజలు చేసి గణనాథుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. వినాయక నవరాత్రి చివరి రోజులో బాగంగా వినాయక మండపాలలోని చిన్నారులు యువకులు గణేష్ మండపాల వద్ద, వివిధ వేషాదరణ వేసి అందరినీ అలరించారు. చిన్నారులు వేసిన వేషధారణలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.తొమ్మిది రోజులు స్వామి వారికి వివిధ రకాల పూజలు, ప్రసాదాలు, నైవేద్యాలు సమర్పించారు.చిన్నలకు పెద్దలకు ఆట పోటీలు నిర్వహించారు.గెలుపొందిన వారికి ఆయా కమిటీల సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు.స్వామి వారి వద్ద ఉట్టి వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించి గణనాథుడిని గంగమ్మ ఒడికి గణేష్ భక్తులు సాగనంపారు.



# లంబాడ, గిరిజన, ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - సీఎం రేవంత్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5,మేజర్ న్యూస్ (సూర్య):** లంబాడ, గిరిజన, ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర లంబాడ, ఆదివాసి, గిరిజన నాయకులు ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు అభివృద్ధి అంశాలు, గిరిజనుల సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ లంబాడ, గిరిజన, ఆదివాసీ సోదర సోదరీమణుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది.గిరిజన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి, మౌలిక వసతులు, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తాం. ప్రతి గిరిజన కుటుంబానికి సమగ్ర అభివృద్ధి అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందిఅని హామీ ఇచ్చారు.అలాగే గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.





# దామరకుంటలో ఘనంగా వినాయకుడి నిమజ్జన వేడుకలు



**కాటారం, సెప్టెంబర్ 05, మేజర్ సూర్య న్యూస్:** కాటారం మండలం దామరకుంట గ్రామంలో వినాయకుడి నిమజ్జనం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ దాతలను గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామ వీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. గణేశుని ముందు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు....

# గంగమ్మ ఒడికి గణనాథుడు



**తరిగొప్పుల సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య** వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకొని తరిగొప్పుల మండల వ్యాప్తంగా కొలువుదీర గణనాథులు నవరాత్రులు ముగియడంతో అన్ని గ్రామాలలోని వినాయక విగ్రహాలను గంగమ్మ గుడికి తరలించారు ఉత్సవ విగ్రహాలను శోభాయాత్రగా నిర్వహించారు ఊరేగింపు సమయంలో మేళ తాళాలు డప్పు చప్పులతో భజనలతో గ్రామంలో ఎక్కడ చూసినా దైవ నామ స్మరణలతో మార్మోగాయి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి నిమజ్జన సమయంలో పోలీస్ ఇబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# 7న పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆలయం మూసివేత

**పాలకుర్తి సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య)** పుణ్యక్షేత్రమైన పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా సెప్టెంబర్ 07 న ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మూసివేసి (ద్వారబంధనం చేసి) తిరిగి సెప్టెంబర్ 8న సోమవారం రోజున సంప్రోక్షణాది పూజ కార్యక్రమాల అనంతరం ఉదయం 07.30 గంటలకు భక్తులకు అర్జిత సేవలు,దర్శనానికి అనుమతించడం జరుగుతుందని ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున భక్తులు ఇట్టి విషయాన్ని గమనించగలరని తెలిపారు.